01 page 12_01 page 12.qxd 11-06-2026 PM 10:30 Page 1

కర్నూలు । నంద్యాల
వార్త
12 జూన్ 2026 శుక్రవారం పేజీలు 4

# ప్రకృతి వ్యవసాయంపై.. దృష్టి పెట్టండి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి**



**గూడూరు,జూన్ 11, ప్రభాతవార్త :** ప్రకృతి వ్యవసాయంపై రైతులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి రైతులకు సూచించారు. గురువారం గూడూరులో ప్రకృతి సేద్యం సాగించిన రైతులు శేఖర్,రామక్రిష్ణల పంట పొలాలను కలెక్టర్ సందర్శించారు. ఈ పంటల సాగుపై రైతులు తీసుకోవాల్సిన మెళుకువల గురించి వివరించారు. పంటలకు రసాయనక ఎరువులను పూర్తిగా తగ్గించి సేంద్రీయ ఎరువల వాడకాలను పెంచుకోవాలన్నారు. అప్పుడే రైతులు ఆశించిన దిగుబడులు సాధిస్తారని, ఇలాంటి ప్రయోజక విషయాలపై రైతులను చైతన్య పర్చాల్సిన భాద్యత వ్యవసాయ అధికారులపై ఉందన్నారు. అదే విధంగా వ్యవసాయంగా ప్రత్యామ్నయంగా పాడి పోషణలు కూడా అభివృద్ధి చేసుకోవాలని వీటికి కావాల్సిన సహాయక చర్యలు ప్రభుత్వం అందిసో ్తందన్నారు. అనంతరం స్థానిక గ్రోమోర్ కేంద్రంతో పాటు 4,6 సచివాలయాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ సందర్భంగా ఎక్కడా ఎరువుల ధరలను అధిక ధరలకు విక్రయించరాదని హెచ్చరించారు. కలెక్టర్ వెంట కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్,స్థానిక వ్యవసాయ అధికారి వరలక్ష్మి ్మ,తాహశీల్దార్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా దినోత్సవానికి..
# రిజిస్ట్రేషన్లు పెంచండి

**: జూన్ 21 యోగా కార్యక్రమానికి 4.62 లక్షల మందిని నమోదు చేయాలని లక్ష్యం**



**కర్నూలు, జూన్ 11, ప్రభాతవార్త :** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించే యోగా కార్యక్రమానికి సంబంధించిన రిజిస్ట్రేషన్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో యోగా ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కలెక్టర్ నిర్దేశించిన మేరకు జిల్లాలో 4 లక్షల 62 వేల మంది యోగా సాధకులను నమోదు చేయాల్సిన లక్ష్యం ఉందని, ఆ సంఖ్యను మించి నమోదు జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. నమోదు చేసుకున్న వారందరూ జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో తప్పని సరిగా పాల్గొనేలా అధికారులు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించనున్న వీడియో కాన్ఫరెన్స్‌కు ముందుగానే క్యూఆర్ కోడ్ ద్వారా నమోదును వేగవంతం చేయాలని ఆదేశించారు. యోగాపై ప్రజల్లో అవగాహన పెంచి, పాల్గొనేవారి సంఖ్యను గణనీయంగా పెంచే దిశగా చర్యలు తీసుకోవాల న్నారు. జిల్లాలో యోగా కార్యక్రమంపై ఆర్టీసీ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. అన్ని ఆర్టీసీ బస్టాండ్లలో క్యూఆర్ కోడ్‌తో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, అలాగే బస్సుల లోపల, బయట క్యూఆర్ కోడ్ స్పష్టంగా కనిపించేలా పోస్టర్లు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో సీఈవో సెట్కూర్ వేణుగోపాల్, జిల్లా పరిషత్ సీఈవో వెంకటరమణారెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌వో భాస్కర్, ఆర్టీసీ రీజనల్ మేనేజర్ శ్రీనివాసులు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు, డీఆర్‌డీఏ పీడీ రమణారెడ్డి, టూరిజం జోనల్ అధికారి లక్ష్మీనారాయణ, డీఎస్‌డీఓ భూపతి, మెప్మా పీడీ శ్రీనివాసులు, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్ఐఓ, డీఈవో తదితర అధికారులు పాల్గొన్నారు.



● వివరాలు 2లో

## మహానాడు ముసుగులో..
# మహా దోపిడీ..!

- ఆలస్యంగా వెలుగుచూసిన వసూళ్ళ బాగోతం
- ప్రభుత్వ ప్రతిష్టకు మాయని మచ్చ
- వసూళ్ళ భాగోతంపై పట్టించుకొని ఎమ్మెల్యే

**నందవరం, జూన్ 11, ప్రభాతవార్తః** తెలుగుదేశం పార్టీ స్థాపన కర్త తెలుగు కళా నటుడు నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకొని కూటమి ప్రభుత్వం చేపడుతున్న రాష్ట్ర అభివృద్ధి ప్రజల ముందుకు తీసుకురావాలనే ఉద్దేశంతో మహానాడు కార్యక్రమం ప్రభుత్వం చేపట్టడం జరిగిందని అందరికి తెలిసిందే. మహానాడు కార్య క్రమానికి అయ్యే ఖర్చు ప్రభుత్వం ద్వారా ప్రతిక్లస్టర్ ఇంచార్జీకి అందించింది. అందుకు విరుద్ధంగా ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండల పరిధిలో పార్టీ మహానాడు ముసుగులో వసూలు చేపట్టారని పలు ఆరోపణలు కోడై కోస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక మహానాడు పేరుతో నియోజకవర్గంలో గత నెలలో...

# బడి బాట..!

- అక్షర యజ్ఞానికి అక్షరోద్యమ బాట..
- నేటి నుంచి పాఠశాలల పున: ప్రారంభం..
- ఇంకా పాఠశాలలకు చేరని విద్యార్థుల యూనిఫామ్‌లు..
- అరకొర వసతులతో పాఠశాలలు..



● వివరాలు 2లో

**వేసవి సెలవులు ముగిశాయి.. పాఠశాలలు గురువారం నుంచి పున: ప్రారంభం కానున్నాయి..50 రోజుల తర్వాత బడి గంట మోగనుంది.. అక్షర యజ్ఞానికి బడులు తెరుచుకుంటున్నాయి. అక్షరోద్యమ బాట పట్టిన పిల్లలంతా ఆటలకు విరామమిస్తూ.. చదువు బాట పట్టనున్నారు.**

**కోసిగి, జూన్ 11, ప్రభాతవార్త :** కొత్త విద్యా సంవత్సరం మొదలవుతున్నా సమస్యలు మాత్రం యధావిధిగా కొనసాగుతున్నాయి.. ఏటా పాఠశాలల ప్రారంభానికి ముందు పాలకులు, అధికారులు ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందిస్తాం..కార్పొరేట్ తరహా వసతులు కల్పిస్తామంటూ ప్రచారం చేస్తున్నారు. తీరా బడులు తెరిచే నాటికి కనీసం దుమ్ము కూడా దులపని పరిస్థితి నెలకొంటుంది.. ఎప్పుడు కూలిపోదామా అని ఎదురు చూసే భవనాలు.. విరిగిన కిటికీలు.. తలుపులు, బల్లలు, దుమ్ము పట్టిన తరగతి గదులు..పనిచేయని కుళాయిలు.. తాళాలు తెరుచుకోని మరుగుదొడ్లు పాఠశాలల దుస్థితికి అద్దం పడుతున్నాయి..చాలా పాఠ శాలల్లో మౌలిక సదుపాయాలు లేవు. పుస్తకాలు కూడా జిల్లాకు సరిగా రాలేదు..యూనిఫారాలు జాడే లేదు.. గతంలో సరఫరా చేసిన యూనిఫాం విద్యా సంవత్సరం ముగిసే వరకు పంపిణీ చేసారు. విద్యార్థులకు ఏటా ఎదురవుతున్న సమస్యలను పరిష్కారించడంలో పాలకులు విఫలమవుతున్నారు.. జిల్లాలో 4485 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలున్నాయి.. వీటిలో 3024 ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 4,08,264 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.. వీరందరికి మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే పాఠశాలల్లో అమలు చేస్తున్న భోజనంపై పర్యవేక్షణ కొరవడుతోంది. కొన్ని చోట్ల ఉపాధ్యాయుల కొరత ఉంది..అయితే ప్రస్తుతం చేపట్టిన ఉపాధ్యాయ బదిలీలలో అన్ని చోట్ల టీచర్లను నియమించవచ్చు..

**వెంటాడుతున్న సమస్యలు:**
జిల్లాలోని అనేక పాఠశాలల్లో ప్రధాన సమస్యలు ఉన్నాయి..వంద నుంచి 120 పాఠశాలల్లో విద్యుత్ సదుపాయం కనిపించడం లేదు..దాదాపు 70 పాఠశాలలకు భవనాలు కూడా లేవు. 300 పాఠశాలలకు...

# కర్నూలులో..
# శని త్రయోదశి వేడుకలు



**కర్నూలు సీటీ జూన్ 11 ప్రభాతవార్త :** కర్నూలు నగరము నందు పవిత్ర తుంగభద్రా నది తీరాన గీతా ప్రచార ధామం నందు వెలసిన శ్రీ శనైశ్వర స్వామి దేవాలయములో శని త్రయోదశి వేడుకలు అత్యంత వైభవముగా శనివారం జరుగుతాయి ఉ.6.00 పూజా కార్యక్రమం ప్రారంభమవుతుందని దేవాలయ కమిటీ అధ్యక్షులు రమణ తెలిపారు. కనుక భక్తులు తమ స్వహస్తాలతో స్వామివారికి తైలాభిషేకం చేసే అవకాశం కల్పించారు. అలాగే మన దేవస్థానం నందు మొట్టమొదటిసారిగా (పావుగడ శని సింగనాపూర్) మాదిరిగా సా.6.30 పల్లకి సేవ కార్యక్రమం ఏర్పాటు చేశారు ప్రతి భక్తునికి భక్తురాలికి పల్లకి మోసే అవకాశం కల్పించారు కనుక భగవద్ బంధువులందరూ వచ్చి స్వామివారి కార్యక్రమములో పాల్గొని అనంతరం తీర్థ ప్రసాదములు స్వీకరించవలసిందిగా దేవస్థాన ప్రధాన కార్యదర్శి మహాబలేష్ సజ్జనార్ తెలియపరచడమైనది.

## కర్నూలు డీఎస్పీగా.. రాఘవేంద్ర

**కర్నూలు, జూన్ 11, ప్రభాతవార్త :** కర్నూలు పోలీస్ సబ్ డివిజన్ అధికారిగా కె.వి రాఘవేంద్ర ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఆదేశాలు జారీ చేసింది. పదోన్నతిపై డిఎస్పీ అయిన కె.వి రాఘవేంద్ర ప్రస్తుతం పోస్టింగ్ కోసం వెయిటింగ్ లో ఉన్నారు. ఆయనను కర్నూలు డిఎస్పీగా నియమించారు. ఇప్పటివరకు కర్నూలు డిఎస్పీగా ఉన్న బాబు ప్రసాద్ పదోన్నతి పై అడిషనల్ ఎస్పీగా వెళ్లారు. దీంతో ఇక్కడ డిఎస్పి పోస్టు ఖాళీగా ఉండడంతో నూతన డిఎస్పీని నియమించారు.

# మహిళలు చట్టాలపై
# అవగాహన కలిగి ఉండాలి

**– ట్రాఫిక్ నియమాలు, బాల్య వివాహాలపై అవగాహన కల్పించిన సీఐ దస్తగిరిబాబు**

**మంత్రాలయం, జూన్ 11, ప్రభాతవార్త;** మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మంత్రాలయం సీఐ దస్తగిరిబాబు సూచించారు. గురువారం మండలంలోని మాలపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళపై జరగే నేరాలు, వాటికి ఉన్న శిక్షల గురించి తెలియజేశారు. బాల్య వివాహాలు చేయరాదని, అలా చేస్తే ప్రొహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి సీఐ తెలియజేశారు. మోటార్ సైకిల్ వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. గూడ్స్ వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించరాదని, నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# సైకిల్ ఎక్కిన ఫ్యాన్ నేత..

**: టిడిపిలో చేరిన కమతం**



**ప్యాపిలి జూన్ 11 ప్రభాతవార్త:** మండలంలో వైసిపికి రాజకీయంగా బిగ్ షాక్ తగిలింది. మండల పరిధిలోని పెద్ద పూజర్ల గ్రామ వైసిపి నాయకులు కమతం భాస్కర్ రెడ్డి వంద కుటుంబాలతో గురువారం డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి సమక్షంలో గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కమతంతో పాటు సైకిల్ ఎక్కిన వారికి ఎమ్మెల్యే కోట్ల కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. అంతకు మునుపు ముందుగా పెద్ద పూజర్ల గ్రామంలో భారీ ఊరేగింపును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం శుభ పరిణామమని తెలిపారు. టిడిపిలో చేరిన కమతం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మచ్చలేని మహా నాయకుడు కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి అని, ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరడం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ఇటీవల ప్రభాతవార్త ప్రచురించి న సైకిల్ ఎక్కనున్న ఫ్యాన్ నేత కథనం నిజమైందని నిరూపిత మైనది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, కోట్ల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో.. అదనపు డీఎంఈ పర్యటన



**కర్నూలు హాస్పిటల్ జూన్ 11 ప్రభాతవార్త** కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని అదనపు వైద్య విద్య సంచాలకుడు డాక్టర్ సత్యనారాయణ మూర్తి సందర్శించి పలు విభాగాల పనితీరును సమీక్షించారు. ఆసుపత్రిలోని నూతన నిర్ధారణ భవనంలో మూడో, నాలుగో అంతస్తుల్లో కొనసాగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులతో చర్చించారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆధునిక వైద్య పరికరాల పనితీరు, వినియోగ విధానాల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాష్ట్ర క్యాన్సర్ సంస్థను సందర్శించి అక్కడ అందుబాటులో ఉన్న అత్యవసర వైద్య పరికరాలు, వాటి ద్వారా అందిస్తున్న సేవలపై వివరాలు సేకరించారు. ఆసుపత్రి ప్రాంగణంలో కొన్ని ప్రాంతాల్లో చెత్త బుట్టలకు మూతలు, నీలిరంగు చెత్త బుట్టలు లేకపోవడాన్ని గమనించిన ఆయన పారిశుధ్య నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం సహించబోమని అధికారులను ఆదేశించారు. అనంతరం కర్నూలు వైద్య కళాశాలలో మొక్కలు నాటి, అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల విస్తరణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

# పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల, జూన్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల టౌన్ 32వ వార్డు పరిధిలోని ఊడుమాల్పురంలో "మీ భూమి మీ హక్కు" కార్యక్రమంలో భాగంగా పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ జి.సూరజ్ ధనుజయ్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ లబ్ధిదారులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను స్వయంగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి రైతుకు భూమిపై పూర్తి హక్కులను కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని, పారదర్శకమైన విధానంలో ఈ పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ పట్టాదారు పాస్ పుస్తకాల ద్వారా రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సులభంగా పొందవచ్చని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో విశ్వనాథ్, ఎమ్మార్వో శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శేషన్న, నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి , 32వ వార్డు ఊడుమాల్పురం టిడిపి ఇంచార్జి కళ్యాణ్, జ్వాలా తిరుమలేష్, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, గ్రామ ప్రజలు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నంద్యాల సబ్ డివిజన్ లోని పలు పోలీస్ స్టేషన్ ల ఆకస్మిక తనిఖీ..

**: ప్రజల రక్షణ ధ్యేయంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేయాలి.. జిల్లా ఎస్పీసునీల్ షొరాణ్**



**నంద్యాల జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల జిల్లా శ్రీ సునీల్ షొరాణ్ గారు గురువారం నంద్యాల సబ్ డివిజన్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా నంద్యాల టూ టౌన్ (2 తాలూకా పోలీస్ స్టేషన్లు, పోలీస్ కంట్రోల్ రూమ్ మరియు గోస్పాడు పోలీస్ స్టేషన్లను ఆయన సందర్శించి పలు రికార్డులు పరిశీలించడంతో పాటు జరుగుతున్న విధులను క్షుణ్ణంగా పరిశీలించారు.
ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లలోని స్టేషన్ డైరీ, క్రైమ్ రికార్డులు, పెండింగ్ కేసుల ఫైళ్లను ఆయన స్వయంగా తనిఖీ చేశారు. రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేట్ ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిస్థితి, రాత్రి వేళల్లో గస్తీ (పెట్రోలింగ్) నిర్వహణ, అసాంఘిక మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై నిఘా ఉంచాలని, నేరాల నియంత్రణకు తీసుకోవలసిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.కంట్రోల్ రూమ్ పనితీరును పరిశీలించి, అత్యవసర సమయాల్లో స్పందించే వేగాన్ని మరింత మెరుగుపరచాలని ఆదేశించారుకెమెరాల పనితీరు, 112 కాల్స్ పై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తించి, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని,శిబిళిళీ ఫిర్యాదులపై నిబద్ధతతో పనిచేయాలని అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల రక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని, విధుల్లో అలసత్వాన్ని సహించేది లేదని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ గారు హెచ్చరించారు.ఈ తనిఖీల్లో జిల్లా ఎస్పీ గారితో పాటు స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దస్తగిరి స్వామి ఉరుసు మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని



**అవుకు రూరల్, జూన్ 11, ప్రభాతవార్తః** అవుకు మండలం రామవరం గ్రామంలో నిర్వహిస్తున్న దస్తగిరి స్వామి ఉరుసు మహోత్సవంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక ఫాతేహాలు సమరి ్పంచారు. ఈసందర్భంగా రామవరం గ్రామానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కాటసాని ప్రసాద్‌రెడ్డి, అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలకు గ్రామస్థులు పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ దస్తగిరి స్వామి ఉరుసు మహోత్సవం సామరస్యానికి, సోదరభావానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. అన్నివర్గాల ప్రజలు ఐక్యంగా పాల్గొని ఈవేడుకలను విజయవంతం చేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి, నిచ్చెనమెట్ల గోపవరం గోపాల్‌రెడ్డి, అంబటి రవిరెడ్డి, రామవరం మనోహర్, కునుకుంట్ల రామన్నతో పాటు వైఎసా ్సర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో..
# బాలుడు మృతి

**గోనెగండ్ల జూన్ 11 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బైలుప్పల గ్రామానికి చెందిన బోయ రాజు దత్తత పుత్రుడు బోయ రుషి (5) అనే బాలుడు వాటర్ హీటర్ ఉన్న నీటిలో చేయి పెట్టడంతో విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందిన బాలుడు తల్లిదండ్రులు తెలిపిన సమాచారం మేరకు బైలుప్పల గ్రామానికి చెందిన బోయ రాజు, అరుణమ్మలకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆ దంపతులకు మగ పిల్లవాడు అంటే చాలా ప్రేమ మగ పిల్లవాడు సంతానం కలగక పోవడంతో రాజు భార్య అరుణమ్మ చెల్లెలు నాగమణి కుమారుడు రుషిని గత మూడేళ్ల క్రితం దత్తత తీసుకొని ఎంతో ప్రేమగా పెంచుకుంటున్నారు. అయితే విధి వక్రీకరించింది. ఆ తల్లిదండ్రుల ప్రేమను చూడలేక పోయిందో ఏమో మరి విద్యుత్తు షాకు రూపంలో మృత్యువు పెంచుకున్న తల్లిదండ్రుల ప్రేమకు రుషిని దూరం చేసింది. గురువారం ఉదయం రుసి బాత్ రూమ్ కు వెళ్ళాడు. అక్కడ వేడి నీటిని కాచెందుకు గాను ఇంట్లో వారు నేటి బిందెలో వాటర్ హీటర్ పెట్టి బయటకు వచ్చారు. అయితే బాత్రూంలో ఎవరు లేని సమయంలో వాటర్ హీటర్ ఉన్న నీటి బిందెలో రుసి చేయి పెట్టాడు. దీంతో విద్యుత్ షాక్ తగిలి బాలుడు అక్కడి అక్కడే మృతి చెందాడు. దీన్ని గమనించిన పెంచుకున్న తల్లి దండ్రులు రాజు, అరుణమ్మలు చికిత్స కోసం ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే బాలుడు మృతి చెందాడు. ఎంతో ప్రేమతో పెంచుకున్న బాలుడు మృతి చెందడంతో ఆ తల్లి దండ్రుల రోధనాలు మిన్నంటాయి. ఆ కుటుంబ సభ్యుల రోదనాలతో ఆప్రాంతంలో విషాద ఛాయలు ఆలముకున్నాయి. అయితే మృతి చెందిన బాలుడు తండ్రి రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# బడి బాట..!

**(మొదటి పేజీ తరువాయి ) :** మంచినీరు సదుపాయం లేదు..ఇంకా 50 నుండి 100 దాకా పాఠశాలలకు మరుగుదొడ్లు లేవు. ఇవే కాకుండా 1500 పాఠశాల లకు ప్రహరీలు లేవు, పాఠశాలల్లో మరుగుదొడ్లు ఉన్నా శుభ్రం చేసుకునేందుకు నీటి సదుపాయం కల్పించలేదు.. **ఇంకా అందని పూర్తిస్థాయి పుస్తకాలు :** పాఠశాలలు ప్రారంభిస్తున్నా పాఠ్య పుస్తకాలు అరకొరగానే జిల్లాకు వచ్చాయి.. ప్రస్తుతానికి 40 శాతం నుండి 60 శాతం వరకు మాత్రమే జిల్లాకు పుస్తకాలు వచ్చినట్లు తెలుస్తోంది..ఇంకా మిగతావి బడులు తెరిచే నాటికి వస్తాయని చెప్పారు కానీ, నేటికి అవి రాలేదని తెలుస్తోంది..ఇక ఇంగ్లీష్ మీడియం కూడా సరిపడ్డనన్ని రాలేదని తెలుస్తోంది..వచ్చిన పుస్తకాలు మండల కేంద్రాలకు బస్సుల ద్వారా సరఫరా చేసారు. కొన్ని తరగతులకు చెందిన పాఠ్యపుస్తకాలు అసలు రాలేదని విద్యాధికారుల ద్వారా తెలుస్తోంది.. **దరి చేరని ఏకరూప దుస్తులు(యూనిఫాం):**పాఠశాలలు ప్రారంభించే నాటికే విద్యార్థులకు ఏకరూప దుస్తులు(యూనిఫాం)లు పంపిణీ చేస్తామని పాలకులు, అధికారులు ప్రకటించారు. జిల్లాలో మూడు లక్షల ఏకరూప దుస్తులు అందజేయాల్సి ఉంది.. కానీ ఇప్పటి వరకు ఒక్క జత కూడా అందలేదు. గడిచిన విద్యా సంవత్సరంలో అయితే విద్యా సంవత్సరం ముగిసే వరకూ దుస్తులు పంపిణీ చేస్తూ వచ్చారు..కాగా రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పించడమే కాకుండ వారికి సంవత్సరానికి ఒక్కొక్కరికి తల్లికి వందనం కింద రూ.15వేలు చొప్పున నగదును అందజేస్తున్నట్లు ప్రకటించారు.. **సర్కార్ బడులు బలోపేతం అయ్యేనా:**ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్తు డోలాయమానంగా మారింది. ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఘనణీయంగా ఉండేది..ఒక తరగతిలో విద్యార్థులను కూర్చో బెట్టడం కష్టంగా మారి ఒకే తరగతిని విభజించి(వేర్వేరు సెక్షన్లు) విద్యాభ్యాసం చేసిన రోజులున్నాయి..కానీ ప్రస్తుతం పాఠశాలల్లో పరిస్థితి అందుకు భిన్నంగా మారింది. పట్టుమని పదిమంది లేని తరగతి గదులు అనేకం. ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతున్నా విద్యార్థులు మాత్రం ప్రైవేట్ పాఠశాలలకు పరుగులు తీస్తున్నారు. తల్లిదండ్రులు ప్రైవేట్ వ్యామోహంలో విద్యార్థులను ప్రభుత్వ బడులకు దూరం చేస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పలచబడుతోంది. ఇదే కొనసాగితే పాత రోజుల్లో మాదిరిగా కడు పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యకు దూరం వావాల్సిన పరిస్థితి నెలకొనే అవకాశం లేకపోలేదు. నిరుద్యోగులకు, ఉద్యోగ అవకాశాల సన్నగిల్లే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంటుందని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసిన అనేక మంది ఉన్నత స్థాయికి రాణించారు. పేద కుటుంబానికి చెందిన విద్యార్థులు సైతం ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించుకున్న సంఘటనలు కోకొల్లలు.. కానీ గతంతో పోల్చితే మాత్రం ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేట్ పాఠశాలలోనే అధికంగా కనిపిస్తోంది.. ప్రైవేట్ పాఠశాలల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికి విద్యార్థుల సంఖ్య మాత్రం సర్కారు బడుల్లో కంటే రెండింతలు ఎక్కువగా ఉన్నట్లు లెక్కల ద్వారా తెలుస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత, క్రీడల్లో ప్రోత్సాహం ఉన్నప్పటికీ విద్యార్థుల సంఖ్య పెరగడం కష్టతరంగా మారిందని చెప్పవచ్చు..కానీ కూటమి ప్రభుత్వం మాత్రం విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి సారించి మేలైన విద్యను అట్టడుగు స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు అందించాలనే కృషి చేస్తోంది.. మరీ దీంతోనైనా ప్రభుత్వ బడులు బలోపేతం అయ్యేనా అని విద్యావేత్తలు చర్చించుకుంటున్నారు..

## మహానాడు ముసుగులో.. మహా దోపిడీ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** వసూళ్ళ పర్వం అలస్యంగా వెలుగులోకి వచ్చి కలకలం రేపుతోంది. మండలంలో కూటమి నేతలు రెండు విధాలుగా ఏర్పడి మండల కేంద్రాలు, ప్రధాన వాణిజ్య కూడళ్లలో మకాం లక్షలు వసూలు చేస్తున్న వైనం బట్టబయలైది. ఎంత? ఎక్కడ? ఎలా? విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం నందవరం మండలంలోనే నాగులదిన్నె, నందవరం, ఎమ్మిగనూరులో ఉన్నటువంటి పార్టీ అభిమానుల దగ్గర, రైసు మిల్లుల యజమానుల, పెద్ద చిన్న వ్యాపారుల నుంచి వేల రూపాయల చొప్పున టార్గెట్ పెట్టి మరీ వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. డబ్బులు ఇవ్వని వారి షాపుల ముందు బైఠాయించి బెదిరింపులకు దిగుతున్నట్లు పలువురు బాధితులు ప్రభాతవార్తకు తెలియపరిచారు.**రసీదు లేదు, లెక్కా లేదు:** వసూలు చేసిన మొత్తానికి ఎలాంటి రసీదులు ఇవ్వడం లేదు. పార్టీ ఫండ్ అని చెప్పి తీసుకుంటున్నారు. రసీదు అడిగితే మహానాడు అయ్యాక మాట్లాడుకుందాం అని దాటవేస్తున్నారని నందవరంకు చెందిన షాపు యజమాని అవేదన వ్యక్తంచేశాడు. ఇప్పటి వరకు నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు కొని ్న లక్షల రూపాయల వరకు వసూలు జరిగిందని దీనికి సంబంధించిన పక్కా లెక్కలు నందవరం పార్టీ కార్యాలయంలో కూడ లేవని స్వయంగా టీడీపీ కార్యకర్త ఒకరు వాపోయారు.**పట్టించుకోని ఎమ్మెల్యే, భగ్గుమంటున్న కేడర్:** ఈదోపిడీపై నియోజకవర్గ ఎమ్మెల్యే ఇప్పటికి మాట మెదపకపోవడం అనుమానాలకు తావిసో ్తంది. బాధితులు నేరుగా ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేసినా స్పందన లేదని సమాచారం. మేం కష్టపడి పార్టీని గెలిపిస్తే కొందరు నేతలు దీన్ని ఆదాయ వనరుగా మార్చుకున్నారు. ఎమ్మెల్యే మౌనం వారికి పరోక్షంగా సహకరిస్తున్నట్లే ఉందని మండలస్థాయి నాయకులు ఒకరు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. **కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు:** ఇది ప్రజా ప్రభుత్వమా లేక వసూళ్ళ ప్రభుత్వమా? అని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. మహానాడు పేరుతో జరుగుతున్న అడ్డుగోలు వసూళ్ల కూటమి ప్రభుత్వ విశ్వసనీయతనే ప్రశ్నార్థకం చేస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇలా కావడంతో కూటమి పార్టీ పరువు జాతీయస్థాయిలో మంటగలిసిపోతోంది. ఈవివాదంపై అదిష్టానం వెంటనే విచారణకు ఆదేశించకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని పార్టీ సీనియర్లు హెచ్చరిస్తున్నారు. ఆలస్యంగా భయటపడిన ఈవసూళ్ళ భాగోతం నియోజకవర్గ రాజకీయాలను ఒక్కసారిగా వేడెక్కించింది. ఇప్పటికైనా నందవరం మండలంలో ఆ నాయకులపై ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని టీడీపీ అభిమానులు, కూటమి అభిమానులు కోరుతున్నారు.

## వర్షాకాలంలో మలేరియా పై ప్రజల అప్రమత్తంగా ఉండండి



**ఆత్మకూరు, జూన్ 11, ప్రభాతవార్త:** పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గరీబ్ నగర్ లో రాష్ట్ర మలేరియా అసిస్టెంట్ డైరెక్టర్ హుస్సే నమ్మ, జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు, ఆరోగ్య విస్తరణాధికారి నిత్యపూజారి గురువారం పట్టణం లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. మలేరియా మాసోత్సవాల సందర్భంగా క్షేత్రస్థాయిలో సిబ్బంది మలేరియా పట్ల కల్పిస్తున్న అవగాహనను మరియు దోమల నివారణ చర్యలను పరిశీలించారు. వర్షాకాలం ప్రారంభమైనందున రాష్ట్రమంతటా ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి దోమ నివారణ చర్యలు చే, ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించాలని, దోమ కాటు వలన వచ్చే డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ మలేరియా డెంగ్యూ కేసులు నమోదు కాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పట్టణంలో ఫాగింగ్ స్ప్రేయింగ్ వంటి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముందు జాగ్రత్తగా వసతి గృహాలలో స్ప్రేయింగ్ చేస్తున్నట్టు త్వరలోనే సమస్యాత్మకమైన గ్రామాల్లో కూడా స్ప్రేయింగ్ చేయాలని సిబ్బందికి సూచించారు. దోమ ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టడంలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు ఆరోగ్య కార్యకర్తలు విశ్వనాథ్, భాస్కర్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్ సన్నాహకంపై సమావేశం



**ఆత్మకూరు, జూన్ 11, ప్రభాతవార్త :** ఖరీఫ్ సీజన్ సన్నాహకంపై ఆత్మకూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని అధికారులతో ముఖ్య సమావే శాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో విత్తనాలు ఎరువులు మరియు పురుగుమందుల దుకాణాల డీలర్లకు గురువారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి నున్నా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎల్నినో ప్రభావం ఉంటుందని కాబట్టి అందుకు అనుగుణంగా పంటలు రకాలు, ఎంపిక చేసుకునే విధంగా రైతులకు అవగాహన కార్యక్రమాలు గ్రామాల్లో నిర్వహించాలని వ్యవసాయ సిబ్బందికి సూచించారు. అదేవిధంగా విశిష్ట సేవా సంఖ్య ప్రతి ఒక్క రైతుకు తప్పనిసరిగా చేయించాలని ,విశిష్ట సేవ సంఖ్య ప్రాముఖ్యత అనగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ ,పంటల భీమా ,పంట రుణాలపై వడ్డీ రాయితీ, యంత్ర పరికరాల పై రాయితీ ,మరియు సూక్ష్మ పోషకాల పై రాయితీ తదితర పథకాలు ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఈ విశిష్ట సంఖ్య అధికారిక గుర్తింపుగా పనిచేస్తుందన్నారు. అదేవిధంగా ఖరీఫ్ సీజన్ పంటలకు ఎరువులు ఈ సంవత్సరం ఏపీఏఐయంస్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ కార్యక్రమం అనగా వ్యవసాయ సిబ్బంది లాగిన్ నందు రిటైల్ డీలర్లను మ్యాపింగ్ చేయడం, రైతులకు యూరియా మరియు డిఏపి అమ్మే ప్రక్రియ పై ఆర్ఎస్కే సిబ్బందికి అవగాహన కల్పించారు. రైతులకు ఏపీఏ ఐఎంఎస్ యాప్ లను తమ మొబైల్లో ఇన్స్టాల్ చేయించి యాప్ యొక్క ఉపయోగాలను వివరించాలని తెలిపారు. రైతులు పంటల పిచికారికి డ్రోన్ సేవలను డ్రోన్ యాప్ ద్వారా పొందాలని తెలిపారు. విత్తనాలు ,ఎరువులు, పురుగుమందుల దుకాణాల డీలర్లతో వ్యవసాయ చట్టాలు, నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమం. ఈ సందర్భంగా ఉప వ్యవసాయ సంచాలకులు గంగాధర్ రావు మాట్లాడుతూ ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలోని విత్తనాలు, ఎరువులు ,పురుగు మందుల డీలర్లు అందరూ వ్యవసాయ చట్టాలు ,నియమ నిబంధనలకు అనుగుణంగా వ్యాపారం నిర్వహించాలని, డీలర్లు ప్రతిరోజు స్టాక్ బోర్డు ,ధరలు పట్టిక నిర్వహించాలని ,ప్రతిరోజు స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వంచే అనుమతి పొందిన విత్తనాలు ,ఎరువులు, పురుగుమందులు మాత్రమే అమ్మాలని, అదేవిధంగా ఎమ్మార్పీ ధరలకు మించి అమ్మ రాదని బిల్ బుక్కు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ఈ పాస్ గ్రౌండ్ బ్యాలెన్స్ ,స్టాక్ రిజిస్టర్ లో వ్యత్యాసాలు లేకుండా నిర్వహించుకోవాలని చట్టాలకు లోబడి వ్యాపారం నిర్వహించుకోవాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ఈ ఖరీఫ్ సీజన్ నుండి యూరియా, డిఏపి ఎరువులను ఏపీ ఏ ఐ ఎంఎస్ యాప్ ద్వారానే డీలర్లు అందరూ విక్రయించాలని అందుకు గాని ఎరువుల డీలర్లకు యాప్ వాడకంపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి హేమలత, పాములపాడు మండల వ్యవసాయ అధికారి మహేశ్వర్ రెడ్డి ,వెలుగోడు మండల వ్యవసాయ అధికారి స్వాతి, కొత్తపల్లి వ్యవసాయ అధికారి అమీరున్నిస బేగం ఆత్మకూరు సబ్ డివిజన్లోని వ్యవసాయ సిబ్బంది ఇన్పుట్ డీలర్లు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ బాధితులకు భరోసాగా ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్



**చిప్పగిరి, జూన్ 11, ప్రభాతవార్త :** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఎనిమిది మంది కార్మికుల కుటుంబాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ లు అండగా నిలిచారని బెల్డోన సొసైటీ బ్యాంక్ చైర్మన్ కొండా రామాంజనేయులు మండల టిడిపి కన్వీనర్ కొండా పురుషోత్తం చెప్పారు.గురువారం వారు స్థానిక మండల టిడిపి కార్యాలయం నందు ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించారు.అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ నందు దుర్ఘటన జరిగిన విషయం తెలుసుకున్న వెనువెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పందించి అక్కడి బాధిత కుటుంబాలకు భరోసాగా నిలవాలని ఉద్దేశంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను,మంత్రి నారా లోకేష్ ను పంపించారన్నారు.అంతేకాక ఒక్కొక్క బాధిత కుటుంబానికి 25 లక్షల రూపాయలు చొప్పున ఎక్స్ గ్రేసియా చెల్లిస్తామని, అంతేకాక అన్ని విధాలుగా వారి కుటుంబాలను ఆదుకుంటామని ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు.వీరి వెంట టీడీపీ సీనియర్ నాయకులు జనార్దన్ స్వామి,జిఎస్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షాన మాట్లాడితే విమర్శలా..?



**చిప్పగిరి, జూన్ 11, ప్రభాతవార్త :** ఆలూరు లోని అగ్రి ల్యాబ్ ను ఆదోనికి తరలిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేయడంపై,అధికారుల ఉదాసీనతపై కర్నూలు జిల్లా పరిషత్ సమావేశంలో మాట్లాడుతున్న ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ప్రసంగాన్ని అడ్డుకుంటూ ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి బెదిరింపు ధోరణిలో వ్యవహరించడం సమంజసం కాదని ఆలూరు నియోజకవర్గ వైసిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్వర్ ఖాన్ అన్నారు.గురువారం ఆయన తన నివాస గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులకు ఎంతో ఉపయోగకరంగా నాడు వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గానికి ఒక అగ్రి ల్యాబ్ ను కేటాయించారన్నారు.రైతు యొక్క పంటల యొక్క స్థితిగతుల పైన శాంపిల్స్ పరీక్షిస్తూ దిగుబడిని ఎలా సాధించాలి అన్న తదితర వివరాలకు సంబంధించిన ల్యాబ్ ను ఆలూరు నుండి అదోనికి తరలించడం ఎంతవరకు న్యాయమంటూ ఇదే విషయాన్ని రైతులు సమాధానం చెప్పాలంటే రైతుల పక్షాన మాట్లాడిన మా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతుండగా అధికారులు సమాధానం చెప్పాలే తప్ప ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి జోక్యం చేసుకొని అడ్డుతగలడం భావ్యం కాదన్నారు.ఆదోనిలో ఒకటే రైతులు ఉన్నట్లు,ఆలూరు నియోజకవర్గంలో రైతులు లేరా అంటూ ఎమ్మెల్యే పార్థసారథి ని సర్వర్ ఖాన్ ప్రశ్నించారు.చేతనైతే టిడిపి పార్టీ అధికారంలో ఉంది కనుక మరొక అగ్రి ల్యాబ్ ను మంజూరు చేయించుకోవాలే తప్ప ఇలా రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఆలూరు నియోజకవర్గంలో ఉన్న అగ్రి ల్యాబ్ ను ఆదోనికి తరలించడం మంచి పద్ధతి కాదన్నారు.ప్రజలు, రైతుల పక్షాన మాట మాట్లాడే వ్యక్తి మా ఎమ్మెల్యే విరుపాక్షి అని,నీవు ఎక్కడ నుంచో వలస వచ్చి కుట్రలు,కుతంత్రాలు ఉండే వ్యక్తిత్వం మీద అంటూ ఎమ్మెల్యే పార్థసారథి పై విమర్శించారు.

## ఎరువుల దుకాణాల అకస్మిక తనిఖీ



**రుద్రవరం, జూన్ 11, ప్రభాతవార్త:** మండలంలోని మందలూరు గ్రామంలోని ఎరువుల దుకాణాలను వ్యవసాయ అధికారి సుమతి ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సి విజయశేఖర్ గురువారం అకస్మికంగా తనిఖీచేశారు. ఆయన మాట్లాడుతూ ఎరువుల డీలర్లు తప్పనిసరిగా ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారానే రైతులకు యూరియా, డిఏపీ పంపిణి చేయాలని వారిని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు స్టాక్ రిజిష్టర్లు, బిల్లు బుక్కులు తప్పనిసరిగా పాటిస్తు ఎటువంటి అవకతవకలు లేకుండా ఎరువుల పంపిణిని నిర్వహించాలని ఆయన తెలిపారు. ఎరువులను బ్లాక్ మార్కెట్కు తరలించినా, అధిక ధరలకు విక్రయించినా వారిపై ఫర్టిలైజర్స్ యాక్టు ప్రకారం లైసెన్సు రద్దుచేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి రాజు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ రమాదేవి ఉన్నారు.

## రాంకో ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



**కొలిమిగుండ్ల, జూన్ 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మీర్జాపురం గ్రామంలో గురువారం కార్పొరేట్ సామాజిక బాధ్యత సిఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామ ప్రజలకు ప్రాథమిక ఆరోగ్యసేవలు అందించడంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ఉద్దేశమనా న్నరు. ఈవైద్యశిబిరంలో గ్రామానికి చెందిన 259 మంది వైద్యపరీక్షలు చేయించుకున్నారు. సాధారణ ఆరోగ్యపరీక్షలు, రక్తపోటు, షుగర్ పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ శశిధర్, రాంకో వైద్యాధికారి పాల్గొని ప్రజలకు ఆరోగ్యపరిక్షణ, పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నివారణపై సూచనలు చేశారు. అలాగే సమయానికి వైద్యపరీక్షలు చేయించుకోవడం దా ్వరా అనేక వ్యాధులను ప్రారంభదశలోనే గుర్తించి నివారించవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో శోభన్కుమార్, నాగరాజు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్బులిటి వైద్యబృంద సభ్యులు పాల్గొన్నారు. గ్రామప్రజల సంక్షేమం కోసం భవిష్యత్తులో కూడ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు, భక్తులు

**రుద్రవరం, జూన్ 11, ప్రభాతవార్త:** మండల కేంద్రం రుద్రవరం సమీపంలో ఆటవీ తీర ప్రాంతంలో వెలసిన అతిపురాతన దేవాలయాలైన శ్రీదొర్వి చెంచులక్ష్మీనరసింహస్వామి, శ్రీగుట్టకొండ నరసింహస్వామి, శ్రీజంబులాపరమేశ్వరీ మాత దేవాలయాలకు వెళ్లె ప్రధాన రహదారి కంకర రాళ్లు తేలడంతో దేవాలయాలను సందర్శించే భక్తులు, అటుగా వెళ్లె రైతులు, వాహనదారులు ఈరోడ్డులో కంకరరాళ్లు తేలడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వాలు మారినా ఈరోడ్డును బాగుచేసే వారే లేరా అని ప్రజలు వాపోతున్నారు. అలాగే ప్రతిసంవత ్సరం అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీఅహోబిల లక్ష్మీనరసింహస్వామి పార్వేట పల్లకీ రుద్రవరం నుండి ఈరోడ్డు వెంట కాలిబాటన నడుచుకుంటూ అహోబిలం చేరుకుంటుంది. ఈరోడ్డు వెంట పార్వేట పల్లకీ మోయాలంటే కంకర రాళ్లు కాళ్లకు కుచ్చుకుంటూ చాల అవస్థలు పడుతూ మోయాల్సి వస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈరోడ్డును బీటీ రోడ్డుగా మార్చాల్సిందిగా కోరుతున్నామన్నారు.

## పశువులకు జబ్బవాపు వ్యాధి నివారణ టీకాలు



**పాములపాడు, జూన్ 11, ప్రభాతవార్త:** పాములపాడు పశువైద్యకే ంద్రంలో ఆవులు, ఎద్దులకు ఉచితంగా జబ్బవాపు వ్యాధి నివారణ టీకాలు ఈనెల 10 నుంచి 30వ తేదీ వరకు వేయడం జరుగుతుందని పశువైద్యాధికారి భాస్కర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ వర్షాకాలం రావడంతో పచ్చికబైళ్ల మట్టి ద్వారా కలుషితమైన మేత, నీటి వలన పశువుల శరీరంలోకి సూక్ష్మజీవులు ప్రవేశించి ఈప్రమాదకరమైన వ్యాధి వ్యాపిస్తుంద న్నారు. పశువులకు తీవ్రమైన జ్వరం, శ్వాస వేగం అవడం, ఆకలి మందగించడం, భుజం లేదా తొడభాగంలో వేడి ఉండి వాపులు రావడం వల్ల పశువులు కుంటుతూ నడుస్తాయని తెలిపారు. వ్యాధి రాకముందే నిరోధక టీకాలు వేయించాలని రైతులకు సూచించారు. ఒకవేళ వ్యాధి సోకినట్ల యితే ఆ పశువుల నుండి మిగిలిన పశువులను వేరుచేయాలన్నారు.నిరోధక టీకాలు ముందే వేయడం ద్వారా పశువులు ఆరోగ్యంగా ఉంటాయని సూచించారు. ఎహెచ్ఏ కవిత పాల్గొన్నారు.

## మలేరియాపై అప్రమత్తంగా ఉండాలి



**కొత్తపల్లి, జూన్ 11, ప్రభాతవార్త:** కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో మలేరియా ప్రబలకుండా ప్రజలు అ ప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మలేరియా అసిస్టెంట్ డైరెక్టర్ ఉశేనమ్మ అన్నారు. ఆమె గురువారం కొత్తపల్లి మండలం ఎర్రమఠం ప్రాథమి వైద్యశాల పరిధిలో ఉన్న కపిలేశ్వరం గ్రామాన్ని జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర్రావుతో కలిసి సందర్శించారు. ఆమె కపిలేశ్వరంలో ప్రజలందరికి మలేరియాపై అవగాహన కల్ి ్పస్తు ఐవిఆర్ఎస్ ప్రై ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం సమీపిస్తున్నందున సీజనల్ వ్యాధులపై అప్రమత ్తంగా ఉండాలని మలేరియా ప్రబలకుండా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు ఉత్పత్తి కాకుండా చూసుకోవడం, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుడా నీటి నిల్వలు గుర్తించి వెంటనే శుభ్రం చేసుకోవాలన్నారు. దోమతెరలు వాడడం, కీటక వికర్షకాలను వినియోగించడం ద్వారా దోమకాటు నుంచి రక్షణ పొందవచ్చన్నారు. ఫీవర్ సర్వేలను ముమ్మరం చేయాలని వైద్యసిబ్బందికి సూచించారు. వైద్యసిబ్బందితో సమావేశమై మలేరియా నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు, సలహాలు అందించారు. ఈకార్యక్రమంలో ఎర్రమఠం ప్రభుత్వ వైద్యశాల వైద్యులు డాక్టర్ హాకిం రషీద్, సబ్ యూనిట్ అధికారి కృష్ణారెడ్డి, ఆరోగ్యసిబ్బంది రాజగోపాల్, శాంతమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంగమేశ్వరంలో విస్తరిస్తున్న గుర్రపు డెక్కా



**కొత్తపల్లి, జూన్ 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సప్తనదులు సంగమేశ్వరం కృష్ణానదిలో గుర్రపుడెక్క ఆకులతో విస్తరిస్తుంది. ఆలయానికి వచ్చే భక్తులు ఘాట్ల వద్ద స్నానం అచరించడానికి అవకాశం లేకుండా గుర్రపు డెక్క విస్తరిస్తుంది. పూర్తిగా విస్తరించకముందే తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని భక్తులు భావిస్తున్నారు. భవనాశి నది ప్రవహిస్తుండడంతో నీరు ఎర్రగా మారి కృష్ణానదిలో కలువడం ద్వారా ఆరు నదుల సంగమంలో భవనాశి నది కలువడాన్ని భక్తులకు ప్రత్యేకంగా కనబడుతుంది.

## తిరుపతిలో కూటమి ప్రభుత్వ పాలన విజయోత్సవ సభ

– పాల్గొన్న రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ



**ఆదోనిటౌన్, జూన్ 11, ప్రభాతవార్త;** తిరుపతిలో శుక్రవారం జరిగే కూటమి ప్రభుత్వ రెండు సంవత్సరాల విజయోత్సవ సభ సందర్భంగా తిరుపతి పట్టణణలోని క్లస్టర్ 4 పరిధిలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషనన డైరెక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు. 13, 14, 15 వార్డులకు సంబంధించి జనసేకరణ గురించి అక్కడ ఉన్న క్లస్టర్ యూనిట్లు, బూత్ ఏజెంట్ల ద్వారా జన సేకరణ తరలించాలని తెలియజేశారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని ఆయన సూచించారు.

## ఓటర్లు జాబితా పైన అవగాహన సదస్సు..



**పత్తికొండ, జూన్ 11, ప్రభాతవార్త :** నియోజకవర్గ కేంద్రంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులకు ఓటర్లు అభ్యంతరాలు మాకు తెలియజేయాలి ప్రతి బూతు లెవల్ ఆఫీసర్లను దగ్గర ఓటర్ లిస్టు ఉన్నది మార్పులు చేర్పులు ఇలాంటివి పైన ప్రతి ఒక్కరు లీస్టును చెక్ చేసుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో పత్తికొండ తాసిల్దార్ హుస్సేన్ భాష తుగ్గలి తాసిల్దార్ రవి ఆర్ ఐ శ్రీనివాసులు వీఆర్వోలు బూతులు వల్ల అధికారులు సచివాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మొలగవల్లిలో దేవమ్మ అవ్వ దేవాలయం నిర్మాణానికి విరాళం అందించిన బంగారు పటేల్ యాదవ్..



**ఆలూరు,జూన్ 11, ప్రభాతవార్త:** ఆలూరు మండలం మొలగవల్లి గ్రామం లో పురాతన దేవాలయం దేవమ్మ అవ్వ గుడి పునః నిర్మాణానికి ఎంపిటిసి బంగారు సునంద పటేల్ యాదవ్ ఒక లక్ష యాభై ఒక్క వెయ్యి వంద పదహారు రూపాయలు ( 1,51,116) ఆలయ కమిటీ నిర్వాహకులు శివస్వామి, మాజీ సర్పంచ్ రంగస్వామి లకు అందించారు. గ్రామ అవిర్భావం నుండి ఉన్న దేవమ్మ ఆలయం శిథిలావస్తకు చేరడంతో గ్రామ పెద్దలు పునః నిర్మాణానికి పునుకున్నారు. ఇదేగాక గ్రామంలో మారెమ్మ అవ్వ దేవాలయం ను కూడా పునః నిర్మిస్తున్నట్లు పెద్దలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు మాణిక్య రెడ్డి, జలంధర్,డాక్టర్ బజారి,హనుమంతరెడ్డి, ఐకాంత్ లు పాల్గొన్నారు.

## అగ్ని వీర్ కు ఎంపికైన గ్రామీణ విద్యార్థి..



**చాగలమర్రి, జూన్ 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని శెట్టివీడు గ్రామానికి చెందిన గ్రామీణ విద్యార్థి తలారి నరసింహుడు 2025:26 న గుంటూరులో జరిగిన అగ్ని వీర్ ర్యాలీలో పాల్గొని ఎంపికయ్యాడని చాగలమర్రి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీవయ్య తెలిపారు. ఈ సందర్భంగా గురువారం విద్యార్థి నరసింహుడు, విద్యార్థి తండ్రి నరసింహుడు ప్రధానోపాధ్యానికి ఎంపికైన విషయం తెలియజేశారు. ఎంపికైన విద్యార్థి నరసింహుని ఉపాధ్యాయులు అభినందించారు. 6 వ తరగతి నుంచి పదవ తరగతి వరకు చాగలమర్రి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించాడని హెచ్ఎం జీవయ్య తెలిపారు. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు అయినప్పటికీ వారి ఆశయానికి కృషిచేసి సైకునికుడిగా ఎంపికయ్యాడని తెలిపారు. భారతదేశానికి సమగ్ర సేవ అందించేందుకు సైనికుడిగా ఎంపిక కావడం చిన్ననాటి నుండి ఆసక్తి ఉండేదని విద్యార్థి తెలిపారు. కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో శిక్షణ ఇస్తారని తెలిపారు. పాఠశాలలో చదివిన ఇడమడకకు చెందిన విద్యార్థి, చాగలమర్రిలోని శెట్టి వీడు బస్టాండ్ నందు , పెద్దమ కాణం వీధిలో మరొకరు ఎంపిక కావడం జరిగిందని విద్యార్థి తెలిపారు. విద్యాబుద్ధులతోపాటు, క్రమశిక్షణ నేర్పి ఎంతోమందిని భావి తరాలకు మంచి పౌరులుగా తీర్చి దిద్దారని విద్యార్థి తల్లిదండ్రులు తెలిపారు.

## రైతుల శ్రేయస్సే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



**వెల్దుర్తి, జూన్ 11, ప్రభాతవార్త :** రైతుల శ్రేయస్సే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా టిడిపి నాయకులు సుబ్బరాయుడు, వెల్దుర్తి సొసైటీ చైర్మన్ బొమ్మన రమాకాంత్ రెడ్డి అన్నారు.పట్టణంలోని వెల్దుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో గురువారం రైతులకు ఎరువులను పంపిణీ చేశారు. ఏపీఎయిమ్స్ యాప్ ద్వారా యూరియా, డిఏపి ఎరువులను రైతులకు అందజేశారు. పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యాంబాబు చొరవతో సొసైటీ ద్వారా ఎల్లప్పుడూ రైతులకు కొరత లేకుండా యూరియా, డిఏపి ఎరువులు అందుబాటులో ఉంటాయని సొసైటీ చైర్మన్ బొమ్మన రమాకాంత్ రెడ్డి తెలిపారు.రైతులకు కావలసినన్ని ఎరువులు వెల్దుర్తి నందు అందుబాటులో ఉన్నాయని ఎరువులకు ఎటువంటి కొరత లేదని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి సీనియర్ నాయకులు సుబ్బారాయుడు తెలిపారు. రైతులు సొసైటీ నందు యూరియా, డిఏపి పొందడానికి వచ్చినప్పుడు తప్పనిసరిగా ఆధార్ తో అనుసంధానమైన ఫోన్ నెంబర్ ఓటీపీ కొరకు తీసుకురావలసి ఉంటుందని పత్తికొండ సహాయ వ్యవసాయ సంచాలకులు మోహన్ విజయ్ కుమార్ తెలిపారు.రైతులు సాగు చేసిన పంట మరియు విస్తీర్ణం ఆధారంగా యూరియా మరియు డిఏపి ఎరువులు ఏపీఎయిమ్స్ యాప్ నందు కేటాయించబడతాయన్నారు. రైతు ఓటిపి ఆమోదం తెలిపిన తర్వాత మాత్రమే యూరియా మరియు డిఏపీ ఎరువులను పంపిణీ చేయబడుతుంది అనంతరం రైతులకు యాప్ ద్వారా యూరియా మరియు డిఏపి ఎరువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి నాయకులు సుబ్బారాయుడు , సొసైటీ చైర్మన్ రమాకాంత్ రెడ్డి , మండల టిడిపి కన్వీనర్ బలరాం గౌడ్ , నాయకులు రామకృష్ణ ఆచారి, దేశాయి మహీధర్ రెడ్డి, అమర్నాథ్ గౌడ్, ఏడిఏ పత్తికొండ మోహన్ విజయ్ కుమార్ , మండల వ్యవసాయ అధికారి అక్బర్ బాషా , సొసైటీ సీఈఓ హనుమంత్ రెడ్డి , సొసైటీ డైరెక్టర్లు కోదండపాని, వెంకటేశ్వర్లు, నాయకులు రామచంద్రుడు,బజారు, రాంబాబు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన నూతన డిప్యూటీ తహసీల్దార్



**బనగానపల్లె, జూన్ 11, ప్రభాతవార్త :** బనగానపల్లె మండల నూతన డిప్యూటీ తహసీల్దార్గా నియమితులైన వి. చంద్రశేఖర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఆయన మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాగంటిలో వెలసిన శ్రీ ఉమామహేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన చంద్రశేఖర్కు ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని ఆలయ ఈవో పాండురంగారెడ్డి, ఆలయ చైర్మన్ బండి మోహేశ్వర రెడ్డి, అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, రాఘవేంద్ర శర్మ, లోకనాథ్ శర్మ, ప్రవీణ్ శర్మ, దేవేంద్ర శర్మలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో గురువిందప్ప, సభ్యులు రామశేఖర్, సురేష్, ఆలయ సిబ్బంది రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం బనగానపల్లె తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్న చంద్రశేఖర్ డిప్యూటీ తహసీల్దార్గా అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. గతంలో జూపాడుబంగ్లా, డోన్, నందికొట్కూరు ప్రాంతాల్లో సేవలందించిన ఆయన తాజాగా బనగానపల్లెకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ సిబ్బంది, ఆర్ఐ ప్రవీణ్ నాయక్ సీనియర్ అసిస్టెంట్ డేవిడ్ శేషాద్రి, వీఆర్వోలు, వీఆర్ఏలు ఆయనకు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ, మండల ప్రజలకు పారదర్శకంగా, వేగవంతమైన రెవెన్యూ సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామస్థాయి రెవెన్యూ సమస్యలను వీఆర్వోలు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు అవసరమైన కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలను సకాలంలో జారీ చేసి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఐక్యంగా ఒలంపిక్ పరుగును విజయవంతం చేద్దాం




**కర్నూలు స్పోర్ట్స్, జూన్ 11, ప్రభాతవార్త :** క్రీడా సంఘాల ప్రతినిధులు ఐక్యత చాటుతూ ఈనెల 23న కర్నూలు నగరంలో నిర్వహించే ఒలంపిక్ డే రన్ ను విజయవంతంగా నిర్వహిద్దామని ముక్తకంఠంతో నినదించారు.గురువారం కర్నూలు అవుట్డోర్ స్టేడియం లోని యోగ హాల్ నందు కర్నూలు జిల్లా ఒలంపిక్ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షత నాగరత్నమయ్య వ్యవహరించారు.స్నేహ భావాన్ని క్రీడాకారుల్లో పెంపొందించేందుకు కర్నూలు నగరంలో ప్రతి సంవత్సరం క్రీడా పోటీలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు.ఈనెల 16వ తేదీ నుంచి 22 వరకు విద్యార్థులకు వివిధ క్రీడాంశాలలో అంతర్ పాఠశాలల క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి 29 క్రీడా సంఘాలు హాజరయ్యాయి. ఈ కార్యక్రమంలో క్రీడా సంఘాల ప్రతినిధులు సునీల్ కుమార్,పాండు రంగారెడ్డి, డాక్టర్ రుద్ర రెడ్డి,అవినాష్ శెట్టి, సతీష్, ఆరిఫ్,వంశీ కృష్ణ,నవీన్, ఈశ్వర్,ముని స్వామి, ప్రకాష్, జైపాల్,ప్రైవేట్ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ప్రతినిధులు బోల్ట్,నరేష్, శివ,నాగరాజు,జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ లు రాఘవేంద్ర, కృష్ణ,కబడ్డీ క్రీడాకారుడు సూరన్న, తదితరులు పాల్గొన్నారు.

## విధ్యుత్ డిఈఈ ని కలిసిన లిబరేషన్ పార్టీ నాయకులు

**నందికొట్కూరు,జూన్ 11,ప్రభాతవార్త:** పట్టణంలోని విధ్యుత్ కార్యాలయంలో సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ నాయకులు విధ్యుత్ డిఈఈ శ్రీనువాసులు ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతు పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో నెలకొన్న విధ్యుత్ సమస్యలను డిఈఈ దృష్టికి తీసుకొని పోయిన వెంటనే స్పంధిస్తూ పరిష్కారిస్తు అందరికి అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. దీనిపై డిఈఈ స్పంధిస్తూ తమ భాధ్యతగా ప్రజలకు, రైతులకు సంభంధించి ఏ సమస్య వచ్చిన వెంటనే పరిష్కారించేందుకు చర్యలు తీసుకుంటామని, అందరికి అందుబాటులో విధ్యుత్ సిబ్బంది ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు శ్రీరాములు, సామాజిక సేవకుడు గుజ్జుల గౌరీశ్వర్నాయుడు, స్వాములు. మహాబాష, శేఖర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్భందిగా అమలు చేయాలి

– కర్నూలు ఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు




**కర్నూలు మున్సిపల్, జూన్ 11, ప్రభాతవార్త:** భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం స్పెషల్ ఇన్‌టెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)ను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశం భవనంలో బిఎల్‌వోలకు ఎస్ఐఆర్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన విధి విధానాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈనెల 15 నుంచి బూత్ లెవెల్ అఫీసర్లు ప్రతి ఇంటిని సందర్శిస్తు ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రతి ఓటరుకు రెండు ఎన్యుమరేషన్ ఫారాలను అందజేసి వాటిని ఓటరుచే స్వయంగా పూర్తిచేయించి అందులో ఒకఫారంపై బిఎల్‌ఓ సంతకం చేసి రసీదురూపంలో తిరిగి ఓటరుకు అందజేయాలని తెలిపారు. ఈసందర్భంగా ఆర్వో మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియకు అవసరమైన పత్రాలు, వివరాలు ప్రజలు సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం ఓటర్ల మ్యాపింగ్ ప్ర క్రియ చురుగ్గా ఉందని ఆరో ్వ పేర్కొన్నారు. ఓటర్లు ఈపిక్ (ఓటరు గుర్తింపుకార్డు) రెండు పాస్‌ఫోటోసైజు ఫోటోలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అలాగే 2002 సంవత ్సరానికి సంబంధించిన ఓటరు జాబితా వివరాలు (జిల్లా, అసెంబ్లీ నియోనియోజక వర్గం, పోలింగ్ కే ంద్రం నం.పార్టు నం. వరుస సంఖ్య) తల్లిదండ్రులు లేదా తాతలు, అమ్మమ్మలు, నాయనమ్మల ఈపిక్ కార్డులు అందుబాటులో ఉంటే మ్యాపింగ్ ప్రక్రియ మరింత సులభతరం ఉంటుందన్నారు. వివాహా అనంతరం ఇతర ప్రాంతాలకు వెళ్లిన మహిళలు, ఇటీవల ఓటరు నమోదుచేసున్న వారు తమ కుటుంబ సభ్యుల ఓటరు వివరాలను ముందుగా సేకరించుకోవాలని సూచించారు. పారదర్శకమైన ఖచ్చితమైన ఓటరు జాబితా తయారిలో భాగంగ ప్రతిఒక్కరు బిఎల్‌వోలకు సహకరించి ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతం కావడానికి తోడ్పడాలన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కమిషనర్ అర్జీవి కృష్ణ, డిప్యూటి కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, తహశీల్దార్ రవికుమార్, డిప్యూటి తహశీల్దార్ ధనుంజయ, మేనేజర్ జునైద్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించండి



**మంత్రాలయం, జూన్ 11, ప్రభాతవార్త;** బీఎల్‌వోలు ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని తహసీల్దార్ రమాదేవి ఆదేశించారు. గురువారం మండలకేంద్రమైన మంత్రాలయం లోని తహసీల్దార్ కార్యాలయంలో బూత్‌స్థాయి అధికారుల (బీఎల్ఓలు) కు సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) శిక్షణ కార్య క్రమాన్ని తహసీల్దార్ నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ మంత్రాలయం మండలం లో ఈనెల 15వ తేదీ నుంచి జూలై 14వ తేదీ వరకు బీఎల్‌వోలు వారి పోలింగ్ కేంద్రం పరిధిలోని ఓటర్ల జాబితాలో నమోదైన ప్రతిఒక్క ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించేందుకు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి తనిఖీలు నిర్వహించాలని, ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారం ఇచ్చి సదరు ఓటరు నుంచి వివరాలను సరి చూసుని ఓటరు సంతకంతో సేకరించాలన్నారు. మరణించిన, డబుల్ ఎంట్రీ, గ్రామం పూర్తిగా వదిలి వెళ్లిన వారి వివరాలను బీఎల్‌ఏల సమక్షంలో విచారణ చేసి తొలగింపు కు సిఫరాసు చేయాలన్నారు.ఓటర్లు జాబితాలో తమ పేర్లనుసరి చూసుకోవాలనిప్రజలకు సూచించారు. రాజకీయ పార్టీల నాయకులు ఈ ఎస్ఐఆర్‌కు సహకరించాలని కోరారు. ఎన్నికల ఉప తహసీల్దార్ జి.కె.గురురాజరావు, డీటీ శశిశేఖర్,పర్యవేక్షకులు సరస్వతమ్మ, జనార్ధన్‌రావు, అశోక్ పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు..



**కోసిగి, జూన్ 11, ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించడమే అప్‌లిఫ్ట్‌మెంట ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ రాధాకృష్ణ, కో ఆర్డినేటర్ ఆదిఆంధ్ర కుమార్‌లు అన్నారు.. గురువారం కోసిగిలోని బాలురు ఉన ్నత పాఠశాలలో సిఎంఎస్ ఇన్ఫో ఫౌండేషన్ సహకారంతో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసారు.. ఈ ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ భరత్, వైద్యసేవలను అందించారు.. గ్రామీణ ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేసారు.. వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు.. ఈలాంటి ప్రాంతంలో ఉచిత వైద్యసేవలను అందించడం హర్షనీయమని ఈ శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన రావడం సంతోషకరమన్నారు..

## పొలంలో దౌర్జన్యంగా సాగు..



**కోసిగి, జూన్ 11, ప్రభాతవార్త :** మా భాగానికి వచ్చిన భూమిలో ఉప్పరి వెంకటేశ్ దౌర్జన్యంగా సాగు చేసుకుంటున్నాడని అంతేకాక మాపైనే పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసులు పెట్టాడని బాధితులు ఉప్పర హనుమప్ప, ఉప్పర నరసింహులు, మురళీ, ప్రశాంత్‌లు ఆరోపించారు.. గురువారం వారువిలేకర్లతో మాట్లాడుతూ సజ్జలగుడ్డం గ్రామ పొలాలు సర్వే నంబరు 222, 212ఏ, 215, 203ఈ గల భూములలో తమ తాతఉప్పరి కోసిగయ్యకు చెందిన 80 ఎకరాలు నలుగురు కుమారులు పెద్ద తిమ్మప్ప, చిన్న తిమ్మప్ప, హనుమప్ప, నరసింహులులకుఅగ్రిమెంట్ ద్వారా భూముల పంపకాలు చేసుకున్నట్లు తెలిపారు.. ఇందుకు సంబందించి ఆన్‌లైన్ ఆర్ఓఆర్‌లలో పేర్లు కూడా నమోదుచేసుకున్నట్లు చెప్పారు.. ఇక తమ భాగానికి వచ్చిన భూమిలో వెంకటేశ్ గత 5 ఏళ్లుగా దౌర్జన్యం ప్రదర్శిస్తు తమ భూమిని సాగుచేసుకుంటూ తమను బెదిరిస్తున్నాడన్నారు.. దీంతో తాము కోర్టును ఆశ్రయించగా ఈ భూమిలో ఎవరు కూడా దిగరాదని ఇంజెక్షన్‌ఆర్డర్ ఇచ్చినట్లు తెలిపారు.. ఈ విషయంపై పోలీసు స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేసామన్నారు..అయినా లెక్కచేయకుండా తమ భూమినిసాగు చేసుకుంటున్నాడని ఆరోపించారు.. ఈ సంవత్సరం తమ పొలంలో సాగు చేసుకునేందుకు ట్రాక్టర్‌లతో ట్రిల్లర్ కొట్టించినట్లుతెలిపారు.. పోలీసులు, పెద్దల సమక్షంలో తమకు న్యాయం చేసి తమ పొలాలను కాపాడాలని, మాపైనే దౌర్జన్యానికి వస్తున్నవెంకటేశ్‌పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు..

## గాంధీనగర్ కాలనీలో నీటి ఎద్దడి పరిష్కారం..

**కోసిగి, జూన్ 11, ప్రభాతవార్త :** కోసిగి పట్టణంలోని గాంధీనగర్ కాలనీలో నీటి ఎద్దడికి పరిష్కారం జరిగింది..గత రెండు సంవత్సరాలుగా ఈ ప్రాంతంలోతాగడానికి గుక్కెడు మంచినీరు దొరికేవి కావు.. ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నప్పటికి ఫలితం శూన్యం.. కాగాఇటీవల కోసిగి మేజరు గ్రామ పంచాయతీకి ప్రత్యేక అధికారిగా వచ్చిన వరప్రసాద్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లారు.. దీంతో స్పందించిన ప్రత్యేక అధికారి దీనిపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా అధికారులతో చర్చించి సమస్య తీవ్రతను తగ్గించేలాచర్యలు తీసుకునేలా పనులు చేపట్టారు.. దీంతో ఈ ప్రాంతానికి ప్రత్యేక పైప్‌లను వేయించి కొత్త వాల్వులను అమర్చిగాంధీనగర్ కాలనీకి నీరు అందించేలా చర్యలు చేపట్టారు.. ఈ మేరకు గురువారం ఈ కాలనీకి మంచినీరు రావడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేసారు..ఈ పైప్‌లైన్‌లను ఏర్పాటు చేయడం ద్వారా గాంధీనగర్ కాలనీ వాసులకు మంచినీటి కష్టాల నుంచి విముక్తి కలిగింది.

## రైతులు ప్రకృతి వ్యవసాయంలో రాణించాలి




**దేవనకొండ, జూన్ 11, ప్రభాతవార్త;** రైతులు ప్రకృతి వ్యవసాయంలో రాణించాలని, ప్రభుత్వాలు కల్పించే అవకాశాలను అందిపుచ్చుకోవాలని జిల్లా ప్రకృతి వ్యవసాయాధికారిణి మాధురి, బంగ్లాదేశ్ ప్రతినిధి అబ్దుల్‌జబోం సోహెల్, ఢిల్లీకి చెందిన సుధా నారాయణన్ సూచించారు. మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలోని గ్రామజ్యోతి కార్యాలయంలో పొదుపు సంఘాల మహిళలతో ప్రకృతి వ్యవసాయంపై అవగాన సమావేశాన్ని నిర్వహించారు. హెల్త్ అండ్ న్యూట్రిషన్, ఎన్ఎఫ్ఎఫ్ ప్రతినిధి గౌతమి ఈ సందర్భంగా స్టాల్‌ను సందర్శించి వారికి చిరుధాన్యాలలో తయారుచేసే వివిధ రకాల స్నాక్స్, వాటి వంటకాల రెసిపీలను వాటిలోని పోషకాలను వివరంగా వివరించారు. అనంతరం డిస్ట్రిక్స్ యాంకర్ అరుణమ్మ మాట్లాడుతూ హెల్త్ అండ్ న్యూట్రిషన్ గ్రామాల్లో ప్రజల ఆరోగ్యం, సరైన పోషకాహారం అందించడం కోసం తాము క్షేత్రస్థాయిలో చేపడుతున్న వివిధ రకాల పోషకాహార కార్యక్రమాలను, వాటి ప్రగతిని ప్రతినిధులకు వివరించారు. గ్రామంలో ప్రతినెల ఫుడ్ బాస్కెట్ కార్యక్రమం గురించి, సహజ వ్యవసాయం గురించి వివరంగా తెలియజేశారు. అనంతరం మహిళలతో ప్రకృతి వ్యవసాయం అమలు తీరుపై చర్చించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి, ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరిస్తున్న విజి భవానిని అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని మరింత బలోపేతం చేయాలని సూచించారు. కప్పట్రాళ్ల గ్రామాన్ని దత్తత తీసుకున్న ఐజీ ఆకే రవికృష్ణతో వర్చువల్‌గా పాల్గొని గ్రామాన్ని పూర్తి స్థాయి ప్రకృతి వ్యవసాయ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. వ్యవసాయమే గ్రామ ప్రజల జీవనాధారం కాబట్టి ప్రతి రైతు ప్రకృతి వ్యయసాయాన్ని అవలంభించాలని తెలిపారు. గ్రామజ్యోతి కమిటీ సభ్యులు విచేసిన అథితులను సత్రఇంచారు. గ్రామంలోని రైతు బి.రంగస్వామి పొలాన్ని సందర్శించారు. రైతు పొలంలో ఏర్పాటు చేసిన పీఎండీఎస్, ఏటీఎం మోడల్, ఏ గ్రేడ్ మోడళ్లను పరిశీలించి వాటి పనితీరు గురించి వివరాలు తెలుసుకున్నారు. అలాగే హార్టికల్చర్‌కు సంబంధించిన మామిడి, చీనీ మొక్కలను పరిశీలించారు. మారుమూల గ్రామంలో ప్రకృతి వ వ్యయసాయం పద్ధతులను పాటిస్తూ నాణ్యమైన ఆహారం, కూరగాయలు, పండ్లను ఉత్పత్తి చేస్తున్న రైతు బి.రంగస్వామిని ప్రతినిధులు అభినందించారు. అనంతరం పొలంలో కొబ్బరి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సే ట్రీస్ మేనేజర్ బి.నారాయణ, దేవనకొండ ఏపీఎం లక్ష్మమ్మ, వెలుగు సీసీ క్రరెన్న, పీఈ సందీప్, డీపీపీ శ్వేత, ఎన్ఎఫ్ఏ బుజ్జేశ్వరుడు, డీఎంఎంటీ బి.రంగస్వామి, ఎఫ్ఎంటీ సుధాకర్, గ్రామ జ్యోతి అధ్యక్షురాలు వి.జి.భవాని, జిల్లా యాంకర్ అరుణ, న్యూట్రిషన్ సిబ్బంది గౌతమి, అనిత, ప్రసూద, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## అయ్యలూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విభాగం డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్



**నంద్యాల, జూన్ 11, ప్రభాతవార్త ప్రతినిధి :** మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు గారితో కలిసి పి. యం.డి. యస్ కిట్ నందు గల 25 రకాల పంటలకు సంబంధించిన విత్తనాలను పొలంలో విత్తుకునే కార్యక్రమం లో పాల్గొనటం జరిగినది. ఈ సందర్భంగా శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ కాలంలో ఇల్లినో ప్రభావంను అధిగమించడానికి పి. యం.డి.యస్ కిట్లలోని విత్తనాలను పొలంలో వెదజల్లోకోవడం ఎంతో ఉపయోగకరమని తెలిపారు.అందువలన రైతులు తొలకరి వర్షాలు కురిసిన వెంటనే పొలాల్లో ఈ కిట్లను విత్తుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి నంద్యాల ప్రసాదరావు గారు మాట్లాడుతూ పి. యం.డి.ఎస్ కిట్ విత్తుకోవటం వలన భూమి నిరంతరం పచ్చదనంతో కప్పబడి , తదుపరి సాగు చేసే పంటలకు సేంద్రీయ ఎరువుగా ఉపయోగపడుతుందని, అలాగే భూమిలో సూక్ష్మజీవుల సంఖ్య వృద్ధి చెందుతుందని, భూమి నీటిని నిలుపుకునే సామర్థం పెరుగుతుందని అలాగే మొక్కలకు అవసరమైన అన్ని పోషకాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ ఖరీఫ్ కాలంలో రాబోవు ఎల్నినో ప్రభావాన్ని పంటలు తట్టుకోగలవని, కావున రైతులు తప్పనిసరిగా ఈ పద్ధతిని ఆచరించాలని రైతులకు సూచించారు.

## నీటి కలుషితాన్ని నివారించేందుకు పైప్‌లైన్‌ల పునర్నిర్మాణం



**ఎమ్మిగనూరు టౌన్,జూన్ 11,ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఎమ్మిగనూరు మునిసిపాలిటీ కీలక చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో మునిసిపల్ కమిషనర్ గంగిరెడ్డి గురువారం పట్టణంలోని 4వ వార్డులో విస్తృతంగా పర్యటించి కాలనీవాసులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వార్డులో జరుగుతున్న తాగునీటి పైప్‌లైన్ మార్పిడి పనులను పరిశీలించారు. గతంలో ఏర్పాటు చేసిన పైప్‌లైన్లు దాదాపు 45 ఏళ్ల నాటి కావడంతో దెబ్బతిని, నీరు కలుషితం అయ్యే అవకాశం ఉన్నందున వాటి స్థానంలో 4 అంగుళాల కొత్త పైప్‌లైన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి కలుషితాన్ని నివారించేందుకు ఈ పనులు చేపట్టినట్లు కమిషనర్ పేర్కొన్నారు. కొత్త పైప్‌లైన్ల ఏర్పాటు ద్వారా తాగునీటి సరఫరా నాణ్యత మెరుగుపడి, ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందుబాటులోకి వస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో డీఈఈ నీరజ, ఏఈ కరుణాకర్, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగా ప్రారంభించిన రైల్వేస్టేషన్

**తుగ్గలి, జూన్ 11,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన తుగ్గలి రైల్వే స్టేషన్లో ఇటీవల కొత్తగా ప్రారంభించిన గుంతకల్లు-మార్కాపురం (57407 నెం.రైలు), అలాగే మార్కాపురం-గుంతకల్లు (57408 నెంబరు రైలు) పగటిపూట నడిచే ప్యాసింజర్ రైలు నిలుపుదల చేయాలని పులువురు రైల్వే ప్రయాణికులు,ఉద్యోగులు,వ్యాపారస్తులు, విద్యార్థులు కోరారు.తుగ్గలి రైల్వే స్టేషన్ నుండి రోడ్డు కనెక్టివిటి ద్వారా అలాగే రైల్వే ప్రయాణికుల రాకపోకల ద్వారా గుంతకల్లు-డోన్ రైల్వే మార్గంలో అధిక ఆదాయం వస్తుందని, ఈ ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ప్రతి రోజు ఎంతో మంది ప్రయాణికులు ప్రయాణిస్తుంటారని, కరోనా కంటే ముందు ఇదే తుగ్గలి రైల్వే స్టేషన్ నుంచి యశ్వంత్‌పూర్-విజయవాడకు వెళ్ళే ప్యాసింజర్ రైలుకు ఎంత ఆదాయం వచ్చిందో ఆ విషయాన్ని రైల్వే ఉన్నతాధికారులు ఒకసారి పరిశీలించి దానిని పరిగణంలోకి తీసుకొని ప్రజల గళం అధికారుల దృష్టిలో ఉంచుకొని, అలాగే గత కొన్ని రోజుల క్రితం ఇదే విషయాన్ని కొంత మంది ఏడిఆర్ఎం ను స్వయంగా కలిసి వివరించామని, పరిశీలించి అందరి ఆసరాలను బట్టి తుగ్గలి రైల్వే స్టేషన్‌లో గుంతకల్లు-మార్కాపురం ప్యాసింజర్ రైలును నిలుపుదల చేసి మండల కేంద్రమైన తుగ్గలి రైల్వే స్టేషన్ కు తగిన న్యాయం చేయాలని పలువురు కోరారు.

## నారాయణ ప్రైమ్ స్కూల్‌లో పేద విద్యార్థులకు ఉచితం




**ఆస్పరి,జూన్ 11,ప్రభాతవార్త:** విద్య ప్రతి విద్యార్థి హక్కు అనే నమ్మకంతో నారాయణ ప్రైమ్ (ఇంగ్లీష్ మీడియం) స్కూల్ ఆస్పరి విద్యార్థుల భవిష్యత్తు కోసం కొన్ని ప్రత్యేక ఫీజు రాయితీలను ప్రకటించడం ఎంతో ఆనందంగా ఉంది అని పాఠశాల కరస్పాండెంట్ నరేష్ ఆచారి, ప్రధానోపాధ్యాయులు ఖలీల్, డైరెక్టర్ దీప్తి అన్నారు. గురువారం జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని (అనాథ), విద్యార్థులకు పూర్తిగా ఉచిత విద్య అందించబడుతుందని, ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది విద్యార్థులు మా పాఠశాలలో చదువుతున్నట్లు అయితే వారిలో ఒకరికి పూర్తిగా ఉచిత విద్య అందించబడుతుందని అని, నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్య, క్రమశిక్షణ, నైతిక విలువలు మరియు ఆధునిక బోధనా విధానాలతో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయులు ఈశన్న, నీలకంత, సతీష్, రంగస్వామి, పద్మావతి, ఆశ్విని, సురేష్, త్రివేణి, నరసింహులు పాల్గొన్నారు.

## 78వ రోజుకు చేరిన నీటి ముంపుభాధితుల దీక్షలు



**నందికొట్కూరు,జూన్ 11,ప్రభాతవార్త:** శ్రీశైలం ప్రాజెక్టు కోసం సర్వస్వం కోల్పోయామని 98 జీవో ప్రకారం ఉద్యోగవకాశాలు కల్పించాలని ముంపు గ్రామాల భాధితులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 78వ రోజుకు చేరుకుంది. స్తానిక ఎన్జీవో భవనం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలో వారు మాట్లాడుతు 78 రోజులుగా తమ న్యాయ సమ్మతమైన డిమాండ్‌ను పరిష్కారించాలని శాంతియుతంగా దీక్షలు చేస్తున్నామని, ఇంత వరకు పాలకులు గాని అధికారులు కాని మావైపు కన్నెత్తి చూడడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్ళు పూర్తి అయిన ఇంత వరకు మాగోడు పట్టించుకోవడంలేదని, ఇప్పటికే భాదితులు అనేక మంది మృతి చెందడం, ఆత్మహత్యలు సైతం చేసుకున్నారని మిగిలిన వారికైన న్యాయం చేయమని కోరుతున్నామని ఇప్పటికైన ప్రభుత్వం మానవతాదృక్పథంతో ఆలోచించి మాకు న్యాయం చేయాలని వారు కోరారు. జయన్న,రాజారావు,లక్ష్మన్న,రాజు,రామాంజనేయులు,నాగేంద్రుడు,రంగయ్య పాల్గొన్నారు.

## ఐక్యతకు నిలువెత్తు నిదర్శనం చెన్నంపల్లి దర్గా ప్రారంభోత్సవం



**తుగ్గలి,జూన్ 11,ప్రభాతవార్త:** మతాలు వేర్వేరైనా మనసులు ఒక్కటేననే సందేశాన్ని చాటిచెబుతూ తుగ్గలి మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో దస్తగిరి స్వామి దర్గా ప్రారంభోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజల సహకారంతో సుమారు రూ. 10 లక్షల వ్యయంతో పునర్మిర్మాణం చేసిన పురాతన దర్గాను భక్తులకు అంకితం చేశారు. ఈ సందర్భంగా హిందూ ముస్లీం సోదరులు కలిసి దర్గా ప్రాంగణంలో పవిత్ర జెండాను ఆవిష్కరించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రెండు మతాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో సోదరబావం, మత సామరస్యం ఎంత బలంగా ఉందో ఈ వేడుక స్పష్టంగా చాటి చెప్పింది. అనంతరం గ్రామంలోని ఆడబిడ్డలకు కొత్త బట్టలు పంపిణీ చేసి ఒడి బియ్యం పోసి ఆశీర్వదించారు. దస్తగిరి స్వామి ఆశీస్సులతో గ్రామంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, వెల్లివిరియాలను భక్తులు ప్రార్థించారు. ఈ సంధర్భంగా పలువురు నాయకలు మాట్లాడుతు దర్గాలు కేవలం ప్రార్థనా స్థలాలు మాత్రమే కాకుండా ప్రేమ మానవత్వం సామరస్యానికి ప్రతీకలని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యతను పెంపొంధించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహాదపడుతాయన్నారు. చెన్నంపల్లిలో నిర్వహించిన ఈ దర్గా ప్రారంభోత్సవం హిందూ-ముస్లీం సఖ్యతకు పరస్పర గౌరవానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీచైర్మన్ బత్తిన వెంకట రాముడు, మాజీ జడ్పీటిసి జగన్నాథ్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సలహా మండలి సభ్యులు పి.వెంకటపతి, గ్రామ పెద్దలు మాభాషా, రాజేంద్రగౌడ్, హుస్సేన్‌షా, షాషావలి, రంజాన్, సుభాన్, అక్బర్‌బాషా, సత్తార్, లక్ష్మినారాయణ చౌదరి, డీలర్ సీనప్ప, కోటేష్‌గౌడ్, రైల్వే కోడూరు ఏపిఎస్పీ ఎస్సై ఆలిబాషా. రంగనాథ్‌రెడ్డి, నాగిరెడ్డి, సుంకన్న, సంజీవ చౌదరి పాల్గొన్నారు.

## స్కూల్ బస్సులు భద్రత నియమాలు పాటించాలి



**డోన్, జూన్ 11, ప్రభాతవార్త :** నేటి నుండి పాఠశాలలో ప్రారంభం అవుతున్న సందర్భంగా విద్యార్థుల కోసం ఏర్పాటు చేసుకున్నాం బస్సులు ప్రతి బస్సుకి ధ్రువీకరణ పత్రంతో సహా ఎఫ్సీలు ఇన్సూరెన్స్ లు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని అందులో ఏ ఒక్కటి లేకున్నా పాఠశాల యజమానులపై మోటర్ వాహనాల చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు గురువారము డోన్ పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన వివిధ స్కూల్ బస్సులు తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోర్ నియోజకవర్గంలో మొత్తం 76 పాఠశాలల బస్సులు ఉండగా అందులో 60 బస్సులు తనిఖీలకు సహకరించాయని ఒక బస్సు పూర్తిగా డామేజ్ కావడంతో దానిని రోడ్డుపై రాకూడదని హెచ్చరించారు అదేవిధంగా 23 బస్సులకు భద్రతాపరమైన లోపాలు ఉండడం వల్ల వాటిని సరిచేసుకోవాలని ఏడు రోజులు సమయం ఇచ్చి సరి చేసుకోవాలన్నారు అదేవిధంగా మిగిలిన బస్సులో కూడా భద్రత లోపాలను సరి చేసిన తర్వాత తిరిగి దానికి తనిఖీ చేసిన తర్వాతనే రోడ్డుపైకి బస్సులు పంపించాలని యజమాన్యాలకు సూచించారు అలా కాకుండా విద్యార్థుల రావణ కోసం ఉపయోగించే పాఠశాల బస్సులు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని భద్రత ప్రమాణాలను ఉల్లంఘించే బస్సులు మరియు సంబంధిత పాఠశాల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు అనంతరం బస్సులో వైర్ కి సంబంధించిన పరికరాలను పరిశీలించారు

## విశాఖ ఉక్కు కర్మాగార మృతులకు కాంగ్రెస్ పార్టీ కొవ్వొత్తులతో నివాళి




**ఎమ్మిగనూరు టౌన్, జూన్ 11, ప్రభాతవార్త :** విశాఖపట్నంలోని విశాఖ ఉక్కు కర్మాగారంలో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన కార్మికులకు ఎమ్మిగనూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సోమప్ప సర్కిల్‌లో గురువారం కొవ్వొత్తులతో నివాళులర్పించారు. మోనం పాటించి మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ కసిం వలి మాట్లాడుతూ ప్రమాదంలో మృతి చెందిన తొమ్మిది మంది కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గాయపడిన ఆరుగురు కార్మికులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు రూ.50 లక్షల ఆర్థిక సాయం ఇవ్వాలని కోరారు.కార్పొరేటర్లకు ఒక న్యాయం, కార్మికులకు మరో న్యాయమా అని ప్రశ్నించిన ఆయన, ఈ ప్రమాదానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మరియు రాష్ట్ర కూటమి ప్రభుత్వం బాధ్యత వహించాలని అన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వీరేష్ యాదవ్, దేశాయ్ షబ్బీర్, ముస్తఫా, అబ్దుల్ రహిమాన్, ఒల్డ్ రఫీక్, అసిఫ్, రఫిక్, అజయ్ పాల్గొన్నారు.

## దళితులు సాగు చేసుకుంటున్న భూములను దళితులకే ఇవ్వాలి



**ఆస్పరి,జూన్ 11,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముత్తుకూరు రెవెన్యూ పరిధిలో 497/2 సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమిలో గత 30 ఏళ్లుగా సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న ఆలారుదిన్నే గ్రామానికి చెందిన మాల పెద్ద మహానంది, మాల మహాదేవ్ వారికి వెంటనే ప్రభుత్వం పట్టాలు పంపిణి చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గుడిసె మహానంది డిమాండ్ చేశారు. గురువారం మాల మహానాడు ఆధ్వర్యంలో భూపోరాటం నిర్వహించారు. వారు మాట్లాడుతు ప్రభుత్వ భూమిలో సాగు చేస్తున్న దలిత పేదలందరికి ప్రభుత్వం పట్టాలు పంపిణి చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆంధోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో దళితులపై రోజురోజుకు దాడులు అధికమవుతున్నాయని వాటిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. ప్రతి దళిత కుటుంబానికి మూడు ఎకరాలు భూమి ఇవ్వాలన్నారు. మాల మహానాడు నాయకులు జైభీమ్ సాయిరాం, భరత్, బొబ్బిలి మల్లికార్జున, వెంకట్‌రాముడు, కేశవ్, మాస్టర్ ఆశోక్‌కుమార్, ఎల్లప్ప, వీరేష్, నరసప్ప, పులికొండ, రామకృష్ణ, చిన్న మహానంది పాల్గొన్నారు.

## విత్తన కొనుగోలు విషయంలో అప్రమత్తంగా ఉండాలి



**గడివేముల, జూన్ 11, ప్రభాతవార్త;** విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు చాలా అప్రమత్తంగా ఉండాలని, విత్తన కొనుగోలులో వ్యవసాయ శాఖ లైసెను ్స పొందిన అధీకృత డీలర్ల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి (ఏఓ) పవన్‌కుమార్ అన్నారు. గురువారం ఏఓ మాట్లాడుతూ విత్తన లైసెన్స్ లేని వారి నుంచి విత్తనాలను కొనుగోలు చేయొద్దన్నారు. అటువంటివారు మీ గ్రామంలో ఉంటే వెంటనే తెలియజేయాలని రైతులకు సూచించారు. విత్తన చట్టం ప్రకారం వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులు విత్తన లైసెన్సు ఉన్న డీలర్ దగ్గర విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత తప్పనిసరిగా బిల్ తీసుకోవాలన్నారు. అప్పుడే విత్తనంలో ఏవైనా సమస్యలు ఉంటే విత్తన చట్టం ప్రకారం మీకు న్యాయం జరుగుతుందన్నారు. విత్తన కొనుగోలు బిల్లుపై లాట్ నంబర్, విత్తన రకం, గడువు తేదీ, డీలర్ సంతకం, రైతు సంతకం, విక్రయదారుడు పేరు, రాష్ట్ర అమ్మకపు పన్ను నంబరు, నికర తూకం, నికర ధర, కంపెనీ పేరు తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. లూజు ఉన్న సంచులు, పగిలిన ప్యాకెట్లు నుంచి విత్తనాలు కొనవద్దన్నారు. గడువు దాటిన విత్తనాల జోలికి వెళ్లొద్దని సూచించారు. విత్తనాల కొనుగోలు చేసిన బిల్లులను పంటకాలం పూర్తయ్యేంతవరకు దాచి పెట్టుకోవాలని, అరువు పద్ధతిలో కొనుగోలు చేసినప్పటికీ బిల్లును విధిగా తీసుకోవాలన్నారు. మొలక శాతం సంతృప్తిగా ఉన్న వాటిని విత్తనాలుగా వాడాలన్నారు.

## దోమల నివారణకు ఏసీఎం మందు స్ప్రే

**గడివేముల, జూన్ 11, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని ఏపీ మోడల్ స్కూల్, కేజీబీవీ, జూనియర్ కళాశాల, బీసీ హాస్టల్‌లో గురువారం నంద్యాల సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీ వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఏసీఎం 5 శాతం (ఆల్ఫా సైఫర్ మిత్రిన్) పిచికారి చేయించారు. భాగంగా పాఠశాలలు, హాస్టల్ గదులు, తరగతి గదులు, మరుగుదొడ్లు, పరిసర ప్రాంతాల్లో దోమలు, ఇతర కీటకాల నివారణ కోసం వర్షాకాలం నేపథ్యంలో దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులను నివారించేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. దోమకాటుకు ప్రజలు గురికాకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. హెల్త్ సూపర్‌వైజర్ మనోహర్, మలేరియా హెల్త్ అసిస్టెంట్స్ రామకృష్ణుడు, మౌలాలి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొలం పనుల్లో రైతులు బిజీ బిజీ..



**పగిడ్యాల, జూన్ 11, ప్రభాతవార్త :**పగిడ్యాల మండలంలో పొలం పనులల్లో రైతులు రైతు కూలీలు బిజీబిజీ అయ్యారు. మృగశిరకార్తీ రాకతో వర్షాలు కురువడంతో రైతుల మొఖాల్లో సంతోషం వెల్లువిరిసింది. ఖరీఫ్ సీజన్‌కు పొలాలను పంటలు సాగుచేసేందకు రైతులు సిద్దంచేసి వుంచారు. ఈనేపథ్యంలో వర్షాలు భారీగా కురిశాయి. దీంతో పంటలను సాగుచేసేందుకు రైతులు సిద్దమయ్యారు. మండలంలోని నెహ్రూనగర్, పాత కొండప్రాగటూరు, కొత్త ముచ్చుమర్రి, పాత ముచ్చుమర్రి, వనములపాడు, ఆంజనేయనగర్, బీరవోలు, సంకిరేణిపల్లె, పగిడ్యాల, లక్ష్మాపురం, పడమర ప్రాతకోట, తూర్పు ప్రాతకోట, రైతు పల్లె గ్రామాలలో పొలం పనులలో రైతులు బిజిబిజి అయ్యారు. పగిడ్యాల మండలంలో 10100ఎకరాలలో పంటలను సాగుచేయవచ్చని అంచనావేసినట్లు మండల వ్యవసాయశాఖ వెల్లడించారు. వరి 1330 ఎకరాలు, మొక్కజొన్న 7469ఎకరాలు, మినుము 270 ఎకరాలు, కందులు 230 ఎకరాలు, పత్తి 200ఎకరాలు పొగాకు 27, పెసర 150 ఎకరాలు ఇతర పంటలు 447 ఎకరాలలో సాగుచేయవచ్చని తెలిసింది. ముఖ్యంగా రైతులు వ్యవసాయ భూములకింద మొక్కజొన్న, మిరప సాగు చేస్తున్నారు. పంటలు సాగుచేస్తున్న సమయంలో మందులు అందుబాటులోలేక ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు ఎర్కొంటున్నారు. కావున సంబంధిత అధికారులు స్పందించి మందుల కొరతలేకుండా చూడాలనీ రైతులు కోరుతున్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించాలి



**మంత్రాలయం, జూన్ 11, ప్రభాతవార్త;** మంత్రాలయంలోని వాహనదారులు, డ్రైవర్‌లు తప్పకుండా ట్రాఫిక్ నియమాలు పాటించాలని మంత్రాలయం ఎస్ఐ మల్లికార్జున అన్నారు. గురువారం డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారన్నారు. డ్రైవర్లు వాహనాలను పార్కింగ్ స్థలంలోనే నిలపాలన్నారు. భక్తులకు, వాహనదారులకు ప్రజలకు ఇబ్బంది కలగకుండా వాహనాలను ఆపాలన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమన్నారు.

## రైతులకు అవగాహన సదస్సు




**డోన్, జూన్ 11, ప్రభాతవార్త :** వ్యవసాయ శాఖ సమన్వయంతో డోన్ మార్కెట్ యార్డ్ నందు కేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని సైంటిస్ట్ డాక్టర్ జి ధనలక్ష్మి గారి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భూమి పరిరక్షణకై చేపట్టాల్సిన చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు అదే విధంగా పంటలకు రసాయనిక ఎరువులు విచక్షణ రహితంగా వేస్తూ పోతే భూమి ఆరోగ్యం దెబ్బతిని భవిష్యత్తులో భూమి వ్యవసాయానికి పనికి రాదని కావున పచ్చి రొట్టె పైర్లు సాగు చేపట్టడం భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వాడటం పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలియ దున్నడం వంటి పద్ధతులు పాటించాలని సూచించారు అదేవిధంగా వివిధ పంటల్లో ఎరువులు యజమాన్యం మరియు సమగ్ర పోషక యజమాన్య పద్ధతి పై అవగాహన కల్పించారు ఎల్లోన్ ను కు అనుగుణంగా చేపట్టాల్సిన పంటల సాగు పద్ధతులు తక్కువ పంట కాల పరిమితి ఉండే రకరకాలపై అవగాహన కల్పించారు. రమణయ్య సుధాకర్ బాలరాజు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న పోలీసులు



**ఆదోనిటౌన్, జూన్ 11, ప్రభాతవార్త;** ఈ విద్యాసంవత్సరం 8వ తరగతిలోకి చదువుకోవడానికి వెళ్తున్న విద్యార్థినికి వివాహం చేయాలని నిశ్చయించిన విషయాన్ని తెలుసుకున్న ఆదోని వన్ టౌన్ పోలీసులు కుటుంబ సభ్యులను సంప్రదించి కౌన్సెలింగ్ ఇచ్చారు.వివరాల్లోకి వెళితే, పట్టణంలోని 35వవార్డు అమరావతి నగర్ కాలనీలో నివాసముంటున్న శారద తన కుమార్తెకు ఎమ్మిగనూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన వినోద్‌కుమార్‌తో బుధవారం రోజు గ్రామంలో బాలికను వివాహం చేసుకోవడానికి నిశ్చయించారు. ఈ మేరకు గురువారం బాలికను వివాహం చేసుకోవడానికి నిశ్చయ తాంబూలం తీసుకోవడానికి పట్టణంలోని అమరావతి నగర్‌కి బయలుదేరారు. విషయం తెలిసిన కుటుంబ సభ్యులు సంబంధిత వన్‌టౌన్ సీఐ చంద్రశేఖర్‌కు ఫిర్యాదు చేయగా సీఐ ఆదేశాల మేరకు కానిస్టేబుళ్లు మల్లయ్య, మహిళా సంరక్షణ కార్యదర్శి హైమావతి, వీఆర్వో గౌసియా, అంగన్‌వాడీ వర్కర్లు కాలనీలో జరిగే కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. తల్లికి, కుటుంబ సభ్యులకు బాల్య వివాహంపై జరిగే అనర్థాలపై అవగాహన కలిగించి కౌన్సెలింగ్ ఇచ్చారు. బాల్యవివాహం చేస్తే ఆరోగ్యపరంగా, శారీరకంగా, మానసికంగా బాలిక ఇబ్బందులు పడుతుందని, 18 ఏళ్లు నిండిన తర్వాతనే వివాహాలు చేయాలని సూచించారు. కుటుంబ సభ్యులు ఒత్తిడి చేసినా, బాలికను ఇబ్బంది పెట్టినా 100కు డయల్ చేయాలని సూచించారు.

04 page 12_04 page 12.qxd 11-06-2026 PM 10:31 Page 1



# యోగా విజయవంత నిర్వహణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలి**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా..**

**నంద్యాల, జూన్ 11 ప్రభాతవార్త ప్రతినిధి :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో నిర్వహించనున్న యోగా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు, యోగా అసోసియేషన్ల సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో యోగ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై యోగా ప్రచార కార్యక్రమాలు, ప్రజల్లో యోగాపై అవగాహన పెంపు చర్యలు, నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 7 నుండి 21 వరకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక యోగా కార్యక్రమాలు, అవగాహన ర్యాలీలు, శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది యోగా కార్యక్రమాల్లో పాల్గొని విశేష



స్పందన చూపారని పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రభుత్వం జిల్లాలకు ప్రత్యేక థీమ్‌లను కేటాయించగా, నంద్యాల జిల్లాకు యోగా అసోసియేషన్ల భాగస్వామ్యంతో ఈనెల 17వ తేదీ కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా సూచించి యున్నారని కలెక్టర్ తెలిపారు. శ్రీశైలం, మహానంది వంటి ఆధ్యాత్మిక క్షేత్రాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా యోగా ప్రాముఖ్యతను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ మేరకు మహానంది దేవస్థానం ప్రాంగణంలో శుక్రవారం ఉదయం 6.30 గంటలకు సుమారు 1,500 మంది పాల్గొనే యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే జూన్ 17న నంద్యాల పట్టణంలో సుమారు 5,000 మంది పాల్గొనే భారీ యోగా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. యోగా కార్యక్రమాల నిర్వహణకు స్పోర్ట్స్ కాంప్లెక్స్ వెలుపల ఉన్న ప్రాంగణాన్ని ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పాల్గొనే వారికి అనుకూలంగా డయాస్ ఏర్పాటు, గ్రీన్ కార్పెట్, తాగునీటి సదుపాయం, పారిశుధ్య నిర్వహణ, పార్కింగ్ తదితర ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచి ప్రతిరోజూ ఫాగింగ్ నిర్వహించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ శేషన్న మాట్లాడుతూ, శానిటేషన్ లేదా ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేందుకు హౌస్‌కీపింగ్ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించేందుకు "పురమిత్ర మొబైల్ యాప్‌లను వినియోగించాలని సూచించారు. ఈ సమావేశంలో యోగా అసోసియేషన్ ప్రతినిధులు, ఆయుష్ కోఆర్డినేటర్ డా. యశోధర, డిఎస్డిఓ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలోనే .. గుండ్రేవుల జల సమర దీక్ష

**- గుండ్రేవుల ప్రాజెక్టు సాధనకై ఐక్యంగా ఉద్యమిద్దాం కదిలి రండి ..**
**- జాతీయ సిపిఎం సమితి సభ్యులు ఎం.ఏ గఫూర్**

**కోడుమూరు, జూన్ 11, ప్రభాతవార్త :** అమరావతిల్లోనే .. గుండ్రేవుల ప్రాజెక్టు సాధనకై రాజకీయాలకతీతంగా జల సమర దీక్షను చేపడుదాం .. కదిలి రండని జాతీయ సిపిఎం సమితి సభ్యులు, మాజీ శాసన సభ్యులు ఎం.ఏ గఫూర్ పిలుపునిచ్చారు. గురువారం కర్నూలు ప్రగతి సమతి వ్యవస్థాపకులు ఎం.శ్రీహర్ష ఆధ్వర్యంలో తలపెట్టిన జల సమర దీక్ష ఏర్పాటులో భాగంగా కోడుమూరులో నిర్వహించిన దీక్షా కార్యక్రమానికి గఫూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమరావతిలో రాజధాని నిర్మాణాలకు లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న వాటిలో కాస్తంతా నిధులతో పూర్తి చేయాల్సిన గుండ్రేవుల ప్రాజెక్టుకు ఖర్చు చేయడం లేదన్నారు. కర్నూలు జిల్లాలో ఆలూరులో వేదవతి, కోడుమూరు నియోజకవర్గ ప్రాంతంలో గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మాణాలను చేపడుతామని గత 2014లోనే టీడీపీ ప్రభుత్వ హయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కర్నూలు జిల్లాలోని ఆలూరు, కోడుమూరు ప్రాంతాలల్లో వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టుల నిర్మాణాలకు రూపకల్పన చేయడమే గాక వాటి నిర్మాణాల సాధనకు కోడుమూరులో భూమి పూజా కార్యక్రమాలను ఎంతో ఆర్భాటంగా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ తరువాత వాటి గురించి నేటి వరకు కూడా ఊసేత్తక పోతున్నారని విమర్శించారు. ఆ ప్రాజెక్టు నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి అవుతాయని ఈ జిల్లాల్లోని ప్రజలు, రైతాంగం ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, అయితే ఆ ఆశలకు చంద్రబాబే నీళ్ల చల్లారన్నారు.




కోడుమూరు కర్నూలు ప్రాంతాలకు తాగు, సాగు నీటి వనరులను ఉపయోగించుకునేందుకు గుండ్రేవుల దగ్గర ప్రాజెక్టుల నిర్మాణం ఏర్పాటు చేయడం ఎంతో అవసరమన్నారు. ఈ ఉద్యమాలకు స్థానిక సిపిఎం, సిపిఐ పార్టీలతో పాటు రైతు సంఘాల ప్రతినిధులు పూర్తి స్థాయిలో మద్దత్తును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వామ పక్షాల నాయకులు రాజు, వీరన్న, రాముడులు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పశువుల సమూహం పునరుత్పత్తి పుస్తక ఆవిష్కరణ



**డోన్ జూన్ 11 ప్రభాతవార్త :** పశుసంవర్ధక రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి అన్నారు గురువారం తన స్వగృహం నందు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాలు గురించి ఆయన మాట్లాడుతూ పశు సంవర్ధక రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటిదని పేర్కొన్నారు పశువులు ఆరోగ్యం సంతానోత్పత్తి వివరాలను క్రమబద్ధంగా నమోదు చేయడం ద్వారా పాడి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు అదేవిధంగా విలేజ్ హార్ట్ ఫర్టిలిట్ రిజిస్టర్ ద్వారా పశువుల పునరుత్పత్తి స్థితిగతులను ఎప్పటికప్పుడు పరిరక్షించడంతో పాటు సకాలంలో వైద్య సేవలు అందించడానికి అవకాశం కలుగుతుందని తెలిపారు కావున రైతులు ప్రభుత్వ పథకాల ద్వారా సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి చెందాలని కోరారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ నాగరాజు పశువర్ధక శాఖ సంబంధించిన అధికారులు మరియు రైతులు అలేబాదు పరమేశు సీమ సుధాకర్ రెడ్డి వెంకట్ నాని పల్లె రాముడు తదితరులు పాల్గొన్నారు

# మానవతా దృక్పథంతో ముందుకొచ్చిన బీసీ ఇందిరా రెడ్డి

**: అంత్యక్రియల కోసం రూ.5 వేల ఆర్థిక సాయం**



**బనగానపల్లె, జూన్ 11 ప్రభాతవార్త:** మండలంలోని చెరువుపల్లె గ్రామానికి చెందిన ముల్లా హుస్సేన్ భాష అనే మతిస్థిమితం లేని వ్యక్తి ఇటీవల బేతంచెర్లలో అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు ఏడుగురు సంతానం ఉండగా, కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో జీవిస్తోంది. ఈ విషాదకర పరిస్థితిని తెలుసుకున్న రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి మానవతా దృక్పథంతో స్పందించారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ, ముల్లా హుస్సేన్ భాష అంత్యక్రియల నిర్వహణ కోసం రూ.5,000ల ఆర్థిక సహాయాన్ని మంత్రి క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు బీసీ ఇందిరా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆపద సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచి సహాయం అందించడం ఎంతో గొప్ప విషయమని వారు పేర్కొన్నారు.

# సభను విజయవంతం చేయండి

**: హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ అరేకల్ రామకృష్ణ**



**ఆదోని రూరల్, జూన్ 11, ప్రభాత వార్త:** శుక్రవారం ఉదయం తిరుపతిలో జరిగే కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల విజయవంత సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని తిరుపతి పట్టణం క్లస్టర్ 4 అబ్జర్వర్ ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆరెకల్ రామకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం ఆయన తిరుపతిలో క్లస్టర్ 4 పరిధిలోకి వచ్చే 13,14,15 వార్డులకు సంబంధించిన క్లస్టర్లు మరియు యూనిట్ సభ్యులు బూత్ ఏజెంట్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సందర్భంగా అరేకల్ రామకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడే రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సభలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు చేరవేసేందుకే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కావున ప్రతి ఒక్క కార్యకర్త తరలిరావాలని పిలుపునిచ్చారు.

# నేడు బిఎల్ఏలకు ఎస్ఐఆర్‌పై శిక్షణ

**-కర్నూలు ఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు**

**కర్నూలు మున్సిపల్, జూన్ 11, ప్రభాతవార్త:** కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని రాజకీయ పార్టీలకు చెందిన బూత్ లెవెల్ ఏజెంట్లకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు గురువారం తెలిపారు. బాలాజీ నగర్‌లోని కర్నూలు కన్వెన్షన్ హాల్ (బైరెడ్డి ఫంక్షన్‌హాల్)లో శుక్రవారం ఉదయం 9 గంటల ఈ శిక్షణ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో నియమితులైన బూత్‌లెవెల్ ఏజెంట్లు శిక్షణకు హాజరుకావాలని ఆర్వో తెలిపారు.

# ఎమ్మెల్యే సాక్షిగా ప్రోటోకాల్ ఉల్లంఘన

**: అధికారం ఉంటే ఏమైనా చేయొచ్చా?**
**: నిబంధనల ఉల్లంఘన పై సభ్యులు ఆగ్రహం**

**ఆదోని రూరల్, జూన్ 11, ప్రభాతవార్త :** సాధారణంగా మండల సర్వసభ్య సమావేశాలకు ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు అంటే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీపీ జడ్పిటిసి, సర్పంచులు ఎంపీటీసీలు మరియు సంబంధిత శాఖ అధికారులు పాల్గొంటారు. గురువారం ఆదోని మండలం సర్వసభ్య సమావేశంలో ఇందుకు విరుద్ధంగా ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందని ఎంపీటీసీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సభను ఎంపీపీ దానమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పార్థసారథి హాజరయ్యారు. అందరి సమక్షంలో సర్వసభ్య సమావేశం ప్రారంభం అయినప్పటికీ కొంత సమయం తర్వాత ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతున్న సమయంలో విరుపాపురం ఎంపీటీసీ శివకుమార్, కో ఆప్షన్ మెంబర్ అస్లంకాద్రిలు కలగజేసుకొని ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారులు మాత్రమే పాల్గొనాల్సి ఉన్నప్పటికీ ఒక పార్టీకి చెందిన వ్యక్తులు సభలో ఎలా పాల్గొంటారని ఎమ్మెల్యేను నిలదీశారు. దీంతో ఎమ్మెల్యే ఈ సభలో ఎవరున్నారు చెప్పాలంటూ సభ ముందు కూర్చున్న సభ్యులను అటూ ఇటూ చూస్తూ ఒక్కసారిగా ఎమ్మెల్యే నవ్వుకోవడం జరిగింది. దీంతో సభ్యులు మాకు సమావేశంలో ఏం పని ఉంది అంటూ సభ నుండి బయటికి వెళ్లారు. ఎమ్మెల్యే సాక్షిగా ప్రోటోకాల్ ఉల్లంఘించిన కూడా తమ పార్టీ కీ చెందిన వాళ్ల కూర్చోవడంతో ఎమ్మెల్యే కూడా చేసేదేమీ లేక సభను అలాగే నడిపించారు. దీంతో అక్కడున్న



చాలామంది సభ్యులు అధికారం ఉంటే ఇలా ఏ హోదా లేకున్నా అధికారిక కార్యక్రమంలో పాల్గొనవచ్చా అంటూ కొంతసేపు చర్చ నడిపారు. ఇటు అధికారులు కూడా ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరిని ఆహ్వానించాలి గాని ఇలా ఎలాంటి హోదా లేని వారిని సభలో ఉంచి సభ ను నిర్వహించడం పై సర్వత్ర విమర్శలు వెళ్ళుతున్నాయి.

# సమర్థ పారిశుద్ధ్య నిర్వహణే స్వచ్ఛ నగరానికి పునాది

**– అందుబాటులో వున్న వనరులతో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలి**
**– నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**కర్నూలు మున్సిపల్, జూన్ 11, ప్రభాతవార్త:** నగరంలోని పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టడం ద్వారా స్వచ్ఛ నగర లక్ష్యాన్ని సాధించవచ్చని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. గురువారం 15వ శానిటేషన్ డివిజన్ మస్టర్‌ను ఆయన తనిఖీచేశారు. అనంతరం స్వచ్ఛమైన ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా మున్సిపల్ శాఖ చేపట్టిన ప్రజాభిప్రాయసేకరణలో వెకనబడిన వీకర్ సెక్షన్ కాలనీ, ఎన్టీఆర్ నగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అలాగే తాగునీటి సమస్యపై ఎక్కువ ఫిర్యాదులు వస్తున్న నిర్మల్ నగర్ ప్రాంతంలో



ఇంటింటికి తిరిగి ప్రజలతో మాట్లాడి సమస్యలపై అరాతీశారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించి పారిశుద్ధ్య సేవలను మరింత మెరుగు పరచాలని సూచించారు. ప్రజల సంతృప్తిస్థాయిని పెంచేందుకు ప్రత్యేక దృష్టిసారించాలని అధికారులను అదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిరా ్యదులు ఎప్పటికప్పుడు స్వీకరించి సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి ఉద్యోగి బాధ్యతాయుతంగా విదులు నిర్వర్తించాలని సూచించారు. అదేవిధంగా పరిమళనగర్ అన్న క్యాంటీన్‌ను తనిఖీచేసిన కమిషనర్ అక్కడ ఒకే ఒక్క సిబ్బంది విధులు నిర్వహిస్తుండటంపై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం మ్యాన్ పవర్ సప్లయర్‌సూపర్‌వైజర్‌కు ఫోను చేసి విధానంలో మార్పు తీసుకురావాలని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ప్రజారోగ్యధికారి డా.ఎం రఘు, డిఈ నరేష్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ శాలిబాష తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలతో ముగిసిన సర్వసభ్య సమావేశం






**: ఎమ్మెల్యేను నిలదీసిన ఎంపీటీసీలు**

**ఆదోని రూరల్, జూన్ 11, ప్రభాతవార్త:** ఆదోని మండల సాధారణ సర్వసభ్య సమావేశం గురువారం అధికారులు నిర్వహించారు. ఈ సమావేశం ఎంపీపీ దానమ్మ అధ్యక్షతన ఎంపీడీవో నాగరాజ్ స్వామి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పార్థసారథి, ఏపీ కురువ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్రప్ప, ఏపీ రజకుల సంఘం ఛైర్మన్ సావిత్రమ్మలు హాజరయ్యారు. ముందుగా సమస్యలతో సర్వసభ్య సమావేశం ప్రారంభమైంది. కో ఆప్షన్ మెంబర్ సాంబగల్ అస్లంకాద్రి , విరుపాపురం ఎంపీటీసీ శివ కుమారులు తమ పదవి కేవలం పేరుకు మాత్రమేనని అధికారులు గ్రామాల్లో మమ్మల్ని పట్టించుకోవడంలేదని మూడు నెలలకు ఒకసారి సమావేశానికి మాత్రమే పిలిచి సమస్యలు పరిష్కారమయ్యాయి అంటే ఎలా అని ఎమ్మెల్యే నిలదీశారు. ఎమ్మెల్యే గెలిచిన వెంటనే ప్రతి గ్రామంలో సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ఇప్పటివరకు ఏ గ్రామంలో కూడా సమస్యలు పరిష్కరించింది లేదని కేవలం మాటలకే పరిమితమయ్యారే తప్ప ఎక్కడ కూడా అభివృద్ధి జరగలేదని వారు వాపోయారు. ఇంతలో ఎమ్మెల్యే కలగజేసుకొని గత వైసిపి ప్రభుత్వం లో నిధులు లేక గ్రామాల్లో అభివృద్ధి కుంటపడింది నిజమేనని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాతే గ్రామాలు రూపురేఖలు మారాయని చెప్పుతున్న తరుణంలో శివకుమార్ వెంటనే మనం ప్రజాప్రతినిధులం పార్టీలతో పని లేదు సార్ ఎవరు అధికారంలో ఉన్న ప్రజలకు అభివృద్ధి చేయాలని సూచించారు. అదేవిధంగా ఎమ్మెల్యేను ఉద్దేశించి శివకుమార్ మీ సోది మాకు వద్దు మాకు ప్రజల అభివృద్ధి అన్నట్టు వ్యవహరించడం జరిగింది. అదేవిధంగా ప్రోటోకాల్ లేని వాళ్ళు కూడా సమావేశంలో ఉంటే ఇక మాతో ఏం పని అంటూ మధ్యలోనే ఎంపీటీసీ సభ్యులంతా కూడా బయటికి వెళ్లడం జరిగింది. అనంతరం అజెండాలను అధికారులు ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి, ఛైర్మన్ దేవేంద్రప్పలు మాట్లాడుతూ ప్రజల అభివృద్ధి కూటమి లక్ష్యమని, ప్రజల సంక్షేమం కోసమే ఈ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా యూరియా కొరత లేదని కేవలం వ్యాపారులు వారి లాభం కోసం రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని, అలాంటి వారిని అధికారులు గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా గ్రామాలలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఉపాధి పనుల్లో ప్రతి ఒక్కరికి కూడా పనులు కల్పించాలని ఆ శాఖ అధికారులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం

**: ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్..**

**నంద్యాల, జూన్11, ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల కోటవీధిలోని శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత శ్రీ బ్రహ్మానందీశ్వర స్వామి దేవస్థానానికి నూతనంగా నియమితులైన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరై, దేవస్థానం నూతన ధర్మకర్తలకు బాధ్యతలను స్వీకరించేలా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవస్థానం ఛైర్మన్‌గా శ్రీ బోయ రామకృష్ణ గారు బాధ్యతలు స్వీకరించారు. వీరితో పాటు పాలక మండలి సభ్యులు మురళీకృష్ణ శర్మ , రాధాకృష్ణ శర్మ , మోహన్ గుప్తా, వెంకటసుబ్బయ్య , రామ పుల్లయ్య, శిరీష, మాధవి, అనంతలక్ష్మి , రమణమ్మ కూడా ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీ బ్రహ్మానందీశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణం భక్తులతో కళకళలాడింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ గారికి దేవస్థానం కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దేవాలయాలు మన సంస్కృతీ




సంప్రదాయాలకు ప్రతీకలని, భక్తులకు మెరుగైన వసతులు కల్పించడంలో ధర్మకర్తల మండలి చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. దైవకార్యాలలో నిమగ్నమై, దేవస్థాన అభివృద్ధికి, భక్తుల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ పరంగా దేవాలయాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దేవస్థానం ఛైర్మన్ బోయ రామకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన మంత్రి ఫరూక్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ బ్రహ్మానందీశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులకు మరింత సౌకర్యవంతంగా తీర్చిదిద్దడానికి, దేవాలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు . పాలక మండలి సభ్యులందరి సహకారంతో దేవస్థానాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రరావు , ఎన్ఎండి ఫిరోజ్, మునియా ఖలీల్ , సురేష్, ఇలియాస్, మురళీధర్, భరద్వాజ శర్మ , శ్యామ్ సుందర్ లాల్, నాగార్జున, చలం బాబు , రాజారాం , పసుపులేటి నారాయణ, శ్యాంసుందర్ గుప్తా మరియు స్థానిక రాజకీయ ప్రముఖులు, భక్తులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నవ వధువులకు ఉచిత పెళ్లి కానుకలు

**: కుల, మతాలకు అతీతంగా సేవా కార్యక్రమం : బీసీ రాజారెడ్డి**



**బనగానపల్లె, జూన్ 11 ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గంలోని వివాహం చేసుకోబోయే నవ వధువులకు ఉచితంగా పెళ్లి కానుకలు అందజేస్తున్నట్లు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నందవరం గ్రామానికి చెందిన ముల్లా రసూల్, షాహిదాబి దంపతుల కుమార్తెతో పాటు బనగానపల్లె పట్టణానికి చెందిన పొగబుడ్డి ఆరిఫ్ భాష, గౌసియాబి దంపతుల కుమార్తెల వివాహాల సందర్భంగా వారికి పెళ్లి కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ, తన తల్లిదండ్రులు కీ.శే. బీసీ గుర్రెడ్డి, లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం 2022 సంవత్సరంలో ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. అప్పటి నుంచి ప్రతి ఏడాది వందలాది మంది నవ వధువులకు పెళ్లి కానుకలు అందజేస్తూ వస్తున్నామని చెప్పారు. పెళ్లి కానుకలో సుమారు రూ.4 వేల విలువైన ప్రముఖ రేమండ్ కంపెనీకి చెందిన వస్త్రాలను అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో పెళ్లి కుమార్తెకు చీర, పెళ్లి కుమారుడికి షర్ట్, ప్యాంట్ వస్త్రాలు ఉంటాయని వివరించారు. కుల, మత భేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు ఈ పెళ్లి కానుకలను అందజేస్తున్నామని తెలిపారు. వధువు కుటుంబ సభ్యులు వివాహ ఆహ్వాన పత్రికతో తనను సంప్రదిస్తే పెళ్లి కానుకను అందజేస్తామని చెప్పారు. బనగానపల్లె, కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల, అవుకు మండలాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీసీ రాజారెడ్డి కోరారు.

# రూ. 1.50 కోట్లతో అభివృద్ధి పనులు

**నందికొట్కూరు, జూన్ 11, ప్రభాతవార్త:** పట్టణంలో నెల కొన్న అన్ని సమస్యలను పరిష్కారిస్తూ దశల వారిగా వేగవంతంగా రూ. 1.50 కోట్లతో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని మున్సిపల్ కమీషనర్ జి.వెంకటరామిరెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు ఎస్సీ, ఎస్టీ,



సబ్‌ప్లాన్ నిధులు రూ. కోటిరూపాయలు, యుడిఏ రూ. 50 లక్షలు మంజూరు అయ్యాయని ప్రణాళిక తయారు చేసి పట్టణంలో సీసీ రోడ్లు, పైపులైన్లు, విద్యుత్ స్థంభాలు వంటి పనులు చేపడుతామని ఆయన తెలిపారు. అలాగే ఆర్టీసీ బస్టాండు నుండి హెచ్‌డిఎఫ్ బ్యాంక్ వరకు రూ. 3 కోట్లతో కె.జి.రోడ్డుపై డివైడర్ల, లైట్లు వేసేందుకు ఇటీవలే ఎమ్మెల్యే భూమి పూజ చేశారని, రోలర్ రావడంలో కొంత ఆలస్యమయిందని రెండు రోజుల్లో పనులు ప్రారంభం అవుతాయని కమీషనర్ తెలిపారు. పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు చేపట్టామని, కార్మికులు సమయపాలన పాటిస్తు పనులు చేస్తున్నారన్నారు. ప్రజలు కూడా పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని అప్పుడే సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. ఇంటి పన్నుల నోటీసులు సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణి చేయడం జరుగుతుందన్నారు.

# చింత నాగిరెడ్డి మృతి బాధకరం

**బీసీ రామనాథ్‌రెడ్డి**

**అవుకు రూరల్, జూన్ 11, ప్రభాతవార్త:** అవుకు మండలం రామాపురం గ్రామానికి చెందిన చింత నాగిరెడ్డి (64) అనారోగ్య కారణాలతో మృతిచెందడం బాధకరమని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి సోదరుడు బీసీ రామనాథ్‌రెడ్డి పేర్కొన్నారు.



ఈసందర్భంగా గురువారం రామాపురం చేరుకొని చింత నాగిరెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈసందర్భంగా బీసీ రామనాథ్‌రెడ్డి మాట్లాడుతూ కుటుంబ సభ్యులు ఈవిషాధాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలని వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**– ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ**

**ఆళ్లగడ్డ, జూన్ 11, ప్రభాతవార్త:** ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ తెలిపారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక, అలాగే అభివృద్ధి సంబంధిత సమస్యలను ఆర్జీలను ఎమ్మెల్యేకు అందజేశారు. ఎమ్మెల్యే ప్రజల నుండి నేరుగా వినతులు స్వీకరించి ప్రతి అర్జీని పరిశీలించి సమస్యలను ఓర్పుగా విన్నారు. అనంతరం ఆమె ప్రజలకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని అదేశించారు.

